

జై భీమ

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 07 | సంచిక 356 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 27, నవంబర్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్



డాక్టర్ బరిగెల
శివ జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

కళ్లదుటే.. భూ కబ్జాలు

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువవుతోందా? కళ్లెదుటే విలువైన భూములు కబ్జాల పాలవుతున్నాయా? ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన వ్యవస్థలే ప్రేక్షకపాత్ర పోషిస్తున్నాయా? భూమాఫియా అక్రమాలకు అధికార అండదండలు తోడవుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ రికార్డుల నిర్వహణలోని లోపాలు కబ్జాదారులకు అవకాశాలుగా మారుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. పేదల గుడిసెలపై మాత్రం చట్టాలు వేగంగా పనిచేస్తున్నాయనే ఆవేదన వ్యక్తమవుతోంది. విలాసవంతమైన భవనాలు, వెంచర్లు, నివిల్లాల నిర్మాణాల వెనుక భూముల హక్కులపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణలో రెవెన్యూ, మున్సిపల్ శాఖల బాధ్యతపై ప్రశ్నలు ఎదురవుతున్నాయి. భూ సర్వేలతో సమస్యలు పరిష్కారమవుతాయా? లేక కబ్జాల బాగోతాలు మరింత వెలుగులోకి వస్తాయా? భావితరాల ఆస్తులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా సమగ్ర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

- హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

కేయూలో సామాన్యులపై ఉక్కుపాదం

విద్యార్థులపై పోలీసుల బల ప్రయోగాన్ని ఉపయోగిస్తున్న వీసీ రిజిస్ట్రార్

మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యక్తులు ఎన్ని దాడులు చేసినా కేసులు ఉండవు

వీసి చెప్పాడని విద్యార్థులను వేధిస్తున్న పోలీసులు

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేయూలో బిజెపి ప్రభుత్వం హవా నడిపిస్తున్నారు

కేయూ స్టేషన్ పక్కపాంటి భూమి కబ్జాకు గురవుతుంటే అధికారుల మౌనమేంది

పీహెచ్డీ ఆశవాహకులపై పోలీసులచే ఉక్కుపాదం మోపుతున్న వీసీ రిజిస్ట్రార్

డిగ్రీ అధ్యాపకుల అక్రమ డాక్టరేట్లను సక్రమం చేయడం

కొరకే గవర్నర్ ను పిలుస్తున్నారు

వీసీ రిజిస్ట్రార్లు అధికార దుర్వినియోగానికి పాల్పడితే

చర్యలు ఉండవా

వీసి రిజిస్ట్రార్ల కనుసందల్లో రెచ్చిపోతున్న అసాంఘిక

శక్తులు వాళ్లకు సహకరిస్తున్న పోలీసులు

సామాన్యుల పైన్నేనా పోలీసుల "ప్రతాపం"

నియంత పాలనతో రెచ్చిపోతున్న వీసీ ప్రతాప్ రెడ్డి

కేయూ సమస్యలను గాలికి వదిలేసి విద్యార్థుల మీదకు

పోలీసులను ఉసిగొలుపుతున్నారు



3



2

2027 కేంద్ర ప్రభుత్వ సెలవుల జాబితా విడుదల

కేంద్ర ఉద్యోగులకు 17 సాధారణ సెలవులు.. ఢిల్లీ కార్యాలయాల్లో రెండు ఆప్షనల్ సెలవుల ఎంపిక

ఇతర రాష్ట్రాల్లో 14 తప్పనిసరి సెలవులు.. పారిశ్రామిక సంస్థలకు గరిష్ఠంగా 16 సెలవులు

పండుగల తేదీల్లో మార్పులకు అవకాశం

నవంబరు 30 నుంచి పార్లమెంట్ భేటీ

కేంద్రం సడెన్ డెసిషన్.. కీలక బిల్లులపై ఉత్కంఠ!

2



సైబరాబాద్ సీపీ రమేశ్ రెడ్డి, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డికి జైలు శిక్ష విధించిన హైకోర్టు

కోర్టు ధిక్కరణ కేసులో ఇద్దరు పోలీస్ అధికారులకు రెండు వారాల సాధారణ జైలు

ఒక్కొక్కరికి రూ. 2,000 జరిమానా

హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు వీలుగా తీర్పు అమలు వారం రోజుల పాటు నిలుపుదల

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

పోలింగ్ శాతం తగ్గిపోవడం సిగ్గుచేటు!

కాకినాడ,26/11/26 జై భీమ్ న్యూస్ :



కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోలింగ్ శాతం 58.52% కి పడిపోవడం అత్యంత దురదృష్టకరమని పౌర సంక్షేమ సంఘంట కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2017-2022 ఎన్నికల్లో 67% 2005-2010 ఎన్నికల్లో 72 % 2000-2005 లో 79శాతం 1987-92 లో 85శాతం 1982-85 లో 83 శాతం పోలింగ్ జరిగిందని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను పాలక వర్గ నిర్వాహణను తోలు బొమ్మలాట చందాన చట్టసభల పాలకులు ప్రహసన ప్రాయం చేయడం.. ఆర్థిక సంఘం నిధులు రాబట్టు కోవడం కోసం మాత్రమే ఎన్నికలు రుద్దుతున్న వైఖరి వలన.. స్థానిక సంస్థలకు బలోపేతం దిశ లేక పోవడం వలన ప్రజలు పోలింగ్ కు రాను రాను దూరం అవుతున్న దుస్థితి ప్రజాస్వామ్య ప్రగతికి మంచి పరిణామం కాదన్నారు. స్థానిక ఎన్నికల్లో పోలింగ్ తగ్గిపోవడం వట్ల చట్ట సభల పాలకులు సిగ్గుపడాలన్నారు.

డ్రైవర్‌కు ఫిట్స్, బస్సును ఆపి 71 మంది ప్రాణాలు కాపాడిన రాంకోటి



హనుమకొండ నవంబర్ 26(జై భీమ్ న్యూస్)

హనుమకొండ నుంచి ఉప్పల్ క్రాస్ రోడ్‌కు 71 మంది ప్రయాణికులతో వెళుతున్న టీజీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు కాజీపేట డీజిల్ కాలనీ సమీపంలో ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్లింది. గురువారం మధ్యాహ్నం 2:15 గంటలకు డ్రైవర్ పి.రాజుకు అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో బస్సుపై నియంత్రణ కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. వెంటనే స్పందించిన కండక్టర్ బి.విజయ్ డ్రైవర్‌ను పైకి లేపి బస్సును ఆపేందుకు ప్రయత్నించారు.అదే సమయంలో ప్రయాణికుడు బనోత్ రాంకోటి అప్రమత్తమై డ్రైవర్ సీటు వద్దకు చేరుకున్నారు. సమయస్ఫూర్తితో బ్రేకులు వేసి బస్సును సురక్షితంగా నిలిపిన రాంకోటి బస్సులోని 71 మంది ప్రయాణికులతో పాటు రోడ్డుపై ఇతర వాహనదారులను కూడా పెను ప్రమాదం నుంచి కాపాడారు.గతంలో జేఎన్ డిపోలో ఐటీఐ అప్రెంటిస్‌గా పనిచేసిన ఆయన ధైర్యసాహసాలపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనలో ప్రయాణికులెవరూ గాయపడకపోవడం ఊరట కలిగించింది.ఆపద సమయంలో స్పందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన బనోత్ రాంకోటి సేవాభావం, ధైర్యం అభినందనీయం.

కాంగ్రెస్ మేనిఫెస్టో హామీ అమలు చేయాలి

పార్ట్‌టైం అధ్యాపకులకు నెలకు రూ.50 వేల గౌరవ వేతనం ఇవ్వాలి
అంబేద్కర్ విగ్రహానికి కుప్లా వినతిపత్రం.. బైక్ ర్యాలీతో నిరసన



కేయూ క్యాంపస్, 26 నవంబర్ (జై భీమ్ న్యూస్) :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులకు నెలకు రూ.50 వేల గౌరవ వేతనం చెల్లించాలని కాకతీయ యూనివర్సిటీ పార్ట్‌టైం లెక్చరర్స్ అసోసియేషన్ (కుప్లా) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించింది.పార్ట్‌టైం అధ్యాపకుల హక్కుల సాధన కోసం యూనివర్సిటీ రెండో గేట్ నుంచి మొదటి గేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన అధ్యాపకులు, దూరవిద్యా కేంద్రం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కుప్లా బాధ్యులు మాట్లాడుతూ.. యూనివర్సిటీల్లో ఏళ్ల తరబడి సేవలందిస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులకు నెలకు రూ.50 వేల గౌరవ వేతనం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ తన అభయహస్తం మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఆ హామీ అమలుకు నోచుకోకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేసి అధ్యాపకులకు న్యాయం చేయాలని కోరారు.హామీ అమలు కోసం చేపట్టిన దశలవారీ ఆందోళనలో భాగంగా తొలుత నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపామని, అనంతరం చాక్‌డౌన్ నిర్వహించామని, తాజాగా బైక్ ర్యాలీ చేపట్టినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కుప్లా అధ్యక్షుడు డాక్టర్ కొర్ర రాజేందర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. నాగేశ్వర్, చీఫ్ అడ్వైజర్లు డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్, డాక్టర్ సుధీర్, డాక్టర్ ఓ. మోహన్, డాక్టర్ బుర్రి ఉమాశంకర్, డాక్టర్ దాడబోయిన శ్రీకాంత్, డాక్టర్ చారి, డాక్టర్ కాలువ భరత్, డాక్టర్ వి. కుమారస్వామి, డాక్టర్ బి. రజిత, డాక్టర్ ఎం. జాస్మిన్, డాక్టర్ సాహితీ, డాక్టర్ నరేందర్, డాక్టర్ పి. రాజేందర్, డాక్టర్ ఆర్. లక్ష్మణ్, డాక్టర్ పి. శ్రీనివాస్, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ రజినీకాంత్, డాక్టర్ విష్ణువర్ధన్, డాక్టర్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్ళదుటే 'భూ' కబ్జాలు..

భహిరంగంగా కబ్జాలకు పాల్పడుతున్న భూమాఫియా
ప్రభుత్వ భూములన్నీ పత్తాకు కనబడకుండా పోతున్నాయి.
తెలంగాణను ముంచేత్తుతున్న కబ్జాల పర్వం.
చట్టాలు భూ కబ్జాలకు వత్తాసు పలుకుతున్నాయి.
న్యాయస్థానాలు భూకబ్జాలకు అండగా నిలుస్తున్నాయి
ప్రభుత్వ శాఖలు పనిగట్టుకొని కబ్జాలను పెంచి పోషిస్తున్నాయి.
రాష్ట్రమంతా ఒకటే భూకబ్జాలు
ప్రభుత్వ భూములను పంచుకుంటున్నారు....!
కబ్జాలను పెంచి పోషిస్తున్న ప్రభుత్వాలు.
రెవెన్యూ చట్టాలు ఎవరికి మేలు చేస్తున్నాయి.
డాక్టర్ బరిగెల శివ



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములు అంతరించిపోతున్నాయని డాక్టర్ బరిగెల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికార యంత్రాంగం భూ కబ్జాలను పెంచి పోషిస్తుందని వాపోయారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని భావితరాలకు ప్రభుత్వ ఆస్తులను గాని,ప్రభుత్వ భూములను గాని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఎక్కడచుసినా ఖరీదైన భూములను అన్నిటిని కబ్జాలు పెట్టేస్తున్నారని మండిపడ్డారు. భూముల కబ్జాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న రెవెన్యూ వ్యవస్థ భూ రికార్డుల తారుమారుకు పాల్పడుతూ భూకబ్జాదారుల కొమ్ముకాస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ప్రభుత్వ భూములలో విలాసవంతమైన భవనాలు, విల్లాలు కట్టబడుతున్నాయని అంత పెద్ద వ్యాపారాలు అంత పెద్ద భూకబ్జాలు ప్రజాప్రతినిధుల సహకారం లేకుండా ప్రభుత్వ అధికారుల సహకారం లేకుండా ఎలా సాధ్యమవుతుందంటూ హెచ్చరించారు. భూకబ్జాలతో ఊహించని స్థిరాస్తులు సంపాదిస్తున్న భూకబ్జాల ముఠా ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ అధికారులకు మున్సిపల్ శాఖల అధికారులకు, రెవెన్యూ అధికారులకు న్యాయస్థానాలకు డబ్బులు చెల్లిస్తూ కబ్జాలను మాఫీ చేయించుకుంటున్నారని తీవ్రమైన ప్రచారం చేసుకుంటున్నారు అన్నారు. కొండలను గుట్టలను సైతం వదలకుండా కబ్జాలు చేస్తున్నారని పెద్ద పెద్ద భవనాలు అన్ని అలాంటి ప్రాంతాల్లోనే కట్టబడుతుండడం భూకబ్జాలకు తిరుగులేకుండా పోతుందన్నారు.

భూకబ్జాల విధ్వంసం..

సామాన్యులు పూరి గుడిసెలు వేసుకుంటే బలవంతంగాను దౌర్జన్యంగాను అధికార బలాన్ని ఉపయోగించి రాత్రులకు రాత్రులే కూల్చివేస్తున్న ప్రభుత్వ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా వేల ఎకరాలలో లక్షల ఎకరాలలో కబ్జాలు నిర్వహించబడుతుండగా వాటిని ఎందుకు పట్టించుకోవడం లేదంటూ సూటిగా ప్రశ్నించారు. మున్సిపల్ శాఖ అధికారులు కబ్జాలు చేయబడుతున్న భూములకు అనుమతులు మంజూరు చేస్తూ ఇలాంటి అనుమతులు మంజూరు చేయబడిన ప్రాంతాలలో భూకబ్జా సమస్యలు తలెత్తినప్పుడు భూ కబ్జాదారులను న్యాయస్థానాలకు పంపిస్తూ కోర్టులలో వాళ్లకు సహకరిస్తూ భూకబ్జాదారులకు అనుకూలమైన ఉత్తర్వులు రావడానికి ప్రత్యక్షంగా సహకరిస్తున్నారని రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇదే తంతు కొనసాగుతుండడం భూకబ్జాల విశ్వాసం అన్నారు. రెవెన్యూ అధికారులు రెవెన్యూ కార్యాలయాలలోని భూ రికార్డుల లొసుగులను భూకబ్జాదారులకు చేరవేస్తూ అధికారిక హోదాలో భూకబ్జా వ్యాపారాలకు పాల్పడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. సామాన్య ప్రజలు తలవాల్చుకోవడానికి జీవనోపాధిగా భావిస్తూ వేసుకుంటున్న పూరి గుడిసెలకు రెవెన్యూ చట్టాలు వర్తిస్తున్నప్పుడు పెద్దపెద్ద భూకబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై రెవెన్యూ చట్టాలు మౌనం ఎందుకు వహిస్తున్నాయి అంటూ సూటిగా నిలదీశారు. ప్రభుత్వ అధికారులే ప్రభుత్వాల నుండి జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ భూముల కబ్జాలలో ప్రత్యక్షంగా పాల్గొంటూ అధికార హోదాను ప్రభుత్వ కార్యాలయాల హక్కులను తాకట్టు పెడుతూ ఎంతటి భూకబ్జా విద్వాంసాలను సృష్టిస్తున్నారో రాష్ట్రవ్యాప్తంగా భూ కబ్జాలా పాలవుతున్న ప్రధాన నగరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంటే తెలిసిపోతుంది అన్నారు. గ్రామస్థాయి నుండి మొదలుకొని పట్టణ స్థాయి వరకు భూకబ్జాల పరంపర కొనసాగుతూనే ఉందని ప్రధాన భూకబ్జాలలో ఎక్కువ శాతం ప్రభుత్వ అధికారులే డబ్బులు పెట్టుబడి పెడుతూ ప్రత్యక్షంగానో పరోక్షంగానో భూ కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. మరోవైపు రాజకీయ నాయకుల ఆస్తులు వేలకోట్లలో పెరిగిపోవడానికి ప్రధాన కారణం భూ కబ్జా లేనంటూ హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా బలవంతంగా నిర్వహించబడుతున్న భూకబ్జాలకు అధికార యంత్రాంగం పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నాయని రాష్ట్ర ప్రజలు తీవ్రంగా హెచ్చరిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములను కాపాడుకోవాలనే మంచి మనసు ప్రభుత్వానికి గాని ప్రజా ప్రతినిధులకు గాని అధికారులకు గాని లేకపోవడం వలన రాష్ట్రంలో విచ్చలవిడి విధ్వంసకరమైన భూకబ్జాలు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో ప్రతి జిల్లాలో ప్రభుత్వ భూములను కబ్జాలు చేయబడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వే అంటూ ప్రజలను మభ్యపెట్టడం మరో రకమైన మోసం అన్నారు. ప్రభుత్వ భూములను రక్షించుకోలేకపోతే తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయి అభివృద్ధికి నోచుకోక అధోగతి పాలవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడుకోలేని ప్రభుత్వాలు ప్రభుత్వ యంత్రాంగాలు ప్రభుత్వ అధికారులు అధికార హోదాకు మోసం చేస్తూ జీవిస్తున్నట్లుగా భావించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ భూములను రక్షించాలనే దృఢ సంకల్పం ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా కళ్ళెదుటే కబ్జాలు జరుగుతుంటే పట్టించుకోకుండా ఉంటున్న అధికారులు నాయకులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాలు దుర్భలమైన జీవితాన్ని జీవిస్తున్నారని గుర్తుచేశారు.

భూ సర్వేలో భూకబ్జాల బాగోతం త్వరలో....

2027 కేంద్ర ప్రభుత్వ సెలవుల జాబితా విడుదల

కేంద్ర ఉద్యోగులకు 17 సాధారణ సెలవులు
ఢిల్లీ కార్యాలయాల్లో రెండు ఆప్షనల్ సెలవుల ఎంపిక
ఇతర రాష్ట్రాల్లో 14 తప్పనిసరి సెలవులు
పారిశ్రామిక సంస్థలకు గరిష్ఠంగా 16 సెలవులు
పండుగల తేదీల్లో మార్పులకు అవకాశం

న్యూఢిల్లీ, నవంబర్ 26 (జై భీమ్ న్యూస్) :

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పరిపాలనా కార్యాలయాలు, పారిశ్రామిక సంస్థలు, బ్యాంకులకు సంబంధించిన 2027 సంవత్సరపు అధికారిక సెలవుల క్యాలెండర్‌ను కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ విడుదల చేసింది. ఇందులో తప్పనిసరి సెలవులు, ఐచ్ఛిక సెలవులు, రెస్ట్రిక్టెడ్ సెలవులకు సంబంధించిన మార్గదర్శకాలను స్పష్టంగా పేర్కొంది. ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు మొత్తం 17 సాధారణ సెలవులు వర్తించనున్నాయి. వీటికి అదనంగా ప్రతి ఉద్యోగి 32 రెస్ట్రిక్టెడ్ సెలవుల జాబితా నుంచి ఏవైనా రెండు సెలవులను ఎంపిక చేసుకోవచ్చు. ఢిల్లీ వెలుపల ఇతర రాష్ట్రాల్లోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు 14 సెలవులను తప్పనిసరిగా ఖరారు చేశారు. వీటికి అదనంగా ప్రభుత్వం ప్రకటించిన 12 ఐచ్ఛిక పండుగల జాబితా నుంచి ఆయా రాష్ట్ర రాజధానుల్లోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సమన్వయ కమిటీలు మరో మూడు సెలవులను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది. ఒకసారి నోటిఫై చేసిన తర్వాత ఈ జాబితాలో ఎలాంటి మార్పులు ఉండవు. పారిశ్రామిక, వాణిజ్య సంస్థలకు గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి అనే మూడు జాతీయ సెలవులతో కలిపి గరిష్ఠంగా 16 సెలవులు అమలవుతాయి. బ్యాంకులకు కేంద్ర ఆర్థిక శాఖ మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక ఆదేశాలు వర్తిస్తాయి. పండుగ సెలవు ఆదివారం లేదా సాధారణ వారాంతపు సెలవు రోజుల్లో వస్తే, దానికి బదులుగా ప్రత్యామ్నాయ సెలవు మంజూరు చేయరు. ఒకటి కంటే ఎక్కువ పండుగలు ఒకే రోజు వచ్చినా ఇదే నిబంధన వర్తిస్తుంది. నెలవంక దర్శనాన్ని బట్టి ఈద్-ఉల్-ఫితర్, బక్రీద్, మొహర్రం, మిలాద్-ఉన్-నబీ పండుగల తేదీలను మార్చే అధికారం సంబంధిత కమిటీలకు, కేంద్ర శాఖకు ఉంటుంది. 2027లో దీపావళి అక్టోబర్ 29వ తేదీ శుక్రవారం వచ్చింది. కొన్ని రాష్ట్రాల్లో నరక చతుర్దశి రోజునే తప్పనిసరి దీపావళి సెలవుగా ప్రకటిస్తే, ఆయా ప్రాంతాల్లోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు కూడా అదే రోజు సెలవు పాటించవచ్చు. 2027లో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ప్రకటించిన సాధారణ సెలవుల వివరాలు: గణతంత్ర దినోత్సవం జనవరి 26, మంగళవారం; ఈద్-ఉల్-ఫితర్ మార్చి 10, బుధవారం; హోలీ మార్చి 23, మంగళవారం; గుడ్ ఫ్రైడే మార్చి 26, శుక్రవారం; శ్రీరామనవమి ఏప్రిల్ 15, గురువారం; మహావీర్ జయంతి ఏప్రిల్ 19, సోమవారం; ఈద్-ఉల్-జుహా (బక్రీద్) మే 17, సోమవారం; బుద్ధ పూర్ణిమ మే 20, గురువారం; మొహర్రం జూన్ 16, బుధవారం; స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15, ఆదివారం; మిలాద్-ఉన్-నబీ ఆగస్టు 15, ఆదివారం; శ్రీకృష్ణాష్టమి ఆగస్టు 25, బుధవారం; మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ 2, శనివారం; విజయదశమి అక్టోబర్ 9, శనివారం; దీపావళి అక్టోబర్ 29, శుక్రవారం; గురునానక్ జయంతి నవంబర్ 14, ఆదివారం; క్రిస్మస్ డిసెంబర్ 25, శనివారం. రాష్ట్రాల కార్యాలయాల కోసం ప్రకటించిన 12 ఐచ్ఛిక సెలవులు: దసరా అదనపు రోజు, హోలీ, జన్మాష్టమి, శ్రీరామనవమి, మహాశివరాత్రి, వినాయక చవితి, మకర సంక్రాంతి, రథయాత్ర, ఓనం, పొంగల్, వసంత పంచమి, ఉగాది/గుడి పడ్వా/బిహు/వైశాఖి/ఛత్ పూజ/కర్వా చౌత్. వీటిలో మూడు సెలవులను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది.

నవంబరు 30 నుంచి పార్లమెంట్ భేటీ

ఢిల్లీ, జై భీమ్ న్యూస్

పార్లమెంటు ఉభయ సభలు నవంబరు 30 నుంచి అత్యవసర శాసన కార్యకలాపాల నిమిత్తం కొన్ని రోజుల పాటు సమావేశం కానున్నాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్‌ను, రాజ్యసభ ఛైర్మన్‌ను కేంద్ర ప్రభుత్వం కోరినట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎక్స్ వేదికగా వెల్లడించారు. లోక్‌సభ నవంబరు 30న (సోమవారం), రాజ్యసభ డిసెంబరు 2న (బుధవారం) ప్రారంభమై.. ప్రభుత్వ వ్యవహారాల అత్యవసర పరిస్థితిని బట్టి డిసెంబరు 3న ముగిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఆగస్టులో నిరవధికంగా వాయిదా పడిన వర్షాకాల సమావేశాలు లాంఛనంగా ముగియలేదు. దీంతో ఆ సమావేశాల పొడిగింపుగానే ఈ స్వల్పకాలిక భేటీలు జరగనున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కొత్త సెషన్‌కు 14 రోజుల ముందస్తు నోటీసు అవసరం కాగా.. కొనసాగుతున్న సెషన్ పొడిగింపునకు రెండు రోజుల నోటీసు సరిపోతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది ప్రత్యేకంగా శీతాకాల సమావేశాలు నిర్వహిస్తారా? లేదా? అనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. కేవలం నాలుగైదు రోజుల వ్యవధిలోనే ఈ సమావేశాలు ముగియనుండటంతో, ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లులపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభ స్థానాల సంఖ్యను 543 నుంచి గరిష్ఠంగా 850కి పెంచే పునర్విభజన (డీలిమిటేషన్), పార్లమెంట్-శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు వంటి కీలక అంశాలు ఈ సమావేశాల ఎజెండాలో ఉండే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ రాజ్యాంగ సవరణలకు ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం కానుంది. సమావేశాల సన్నాహాలు పూర్తి చేసి అందుబాటులో ఉండాలని మంత్రులను ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశించిన మరుసటి రోజే ఈ ప్రకటన రావడం గమనార్హం.

కేయూలో సామాన్యులపై ఉక్కుపాదం

విద్యార్థులపై పోలీసుల బల ప్రయోగాన్ని ఉపయోగిస్తున్న వీసీ రిజిస్ట్రార్
మత విద్వేషాలను రెచ్చగొట్టే వ్యక్తులు ఎన్ని దాడులు చేసినా కేసులు ఉండవు
వీసి చెప్పాడని విద్యార్థులను వేధిస్తున్న పోలీసులు
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేయూలో బిజెపి ప్రభుత్వం హవా నడిపిస్తున్నారు
కేయూ స్టేషన్ పక్కపాంటి భూమి కబ్జాకు గురవుతుంటే అధికారుల మౌనమేంది
పీహెచ్డీ ఆశవాహకులపై పోలీసులచే ఉక్కుపాదం మోపుతున్న వీసీ రిజిస్ట్రార్
డిగ్రీ అధ్యాపకుల అక్రమ డాక్టరేట్లను సక్రమం చేయడం కొరకే గవర్నర్ ను పిలుస్తున్నారు
వీసీ రిజిస్ట్రార్లు అధికార దుర్వినియోగానికి పాల్పడితే చర్యలు ఉండవా
వీసి రిజిస్ట్రార్ల కనుసందల్లో రెచ్చిపోతున్న అసాంఘిక శక్తులు వాళ్లకు సహకరిస్తున్న పోలీసులు
సామాన్యుల పైన్నేనా పోలీసుల "ప్రతాపం"
నియంత పాలనతో రెచ్చిపోతున్న వీసీ ప్రతాప్ రెడ్డి
కేయూ సమస్యలను గాలికి వదిలేసి విద్యార్థుల మీదకు పోలీసులను ఉసిగొలుపుతున్నారు



హైదరాబాద్, జై భీమ్ డెస్క్ :

ఉత్తర తెలంగాణ ఉన్నత విద్యకు పెద్దదిక్కుగా నిలుస్తున్న కాకతీయ విశ్వవిద్యాలయంలో వీసీ రిజిస్ట్రార్ల అణచివేత ఆగడాలు పెట్రేగిపోతున్నాయని విద్యార్థి సంఘాలు హెచ్చరిస్తున్నాయి. వీసీ రిజిస్ట్రార్లకు అనుకూలమైన అధికారులు అనుకూలమైన ఆసాంఘిక శక్తులు విద్యాలయాన్ని భ్రష్ట పట్టిస్తుంటే కనీసం పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న వీసీ రిజిసస్ట్రార్ల వ్యవహార శైలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని పూర్తిస్థాయిలో బాదనంపాలు చేస్తుందని స్పష్టంగా అర్థం అవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతుండగా కాకతీయ విశ్వవిద్యాలయంలో వీసీ ప్రతాపరెడ్డి రిజిస్ట్రార్ రామచంద్రం బిజెపి కొమ్ముకాస్తూ ఆర్ఎస్ఎస్ ముసుగువేసుకుని దానిని ధరించే విధంగా పాలన చేస్తున్నారని విద్యార్థి సంఘాలు తీవ్రంగా హెచ్చరిస్తున్నాయి. కేయూలో అరాచక శక్తులు ఆగడాలు విపరీతంగా పెరిగిపోతుంటే వాళ్లపై కనీసపు చర్యలు తీసుకోవడానికి వెనుకాడుతున్న స్టేషన్ అధికారులైన పోలీసులు కేయూ స్టేషన్ పరిధిలోని యూనివర్సిటీ భూమిని కబ్జాలు పెట్టి రోడ్లు వేసుకుంటూ వీసీ రిజిస్ట్రార్ కనుసందుల్లో కేయూ అధికారుల అక్రమాలను వాళ్ళ అవినీతిని ప్రశ్నిస్తున్న సామాన్యులపై ఉక్కుపాదం మోపుతున్నారని విద్యార్థి సంఘాల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు ఉన్నతాధికారులకు కాకతీయ విశ్వవిద్యాలయంలో జరిగే దుర్మార్గపు పాలన పట్ల సరియైన సమాధానం ఇవ్వకుండా అధికారులు ఏది చేసినా దానికి వత్తాసు పలికే విధంగా వాళ్ళ కనసందల్లో పోలీసులు విద్యార్థులపై రెచ్చిపోవడం చూడడానికే వికారంగా ఉందని మేధావులు హెచ్చరిస్తున్నారు. రిజిస్ట్రార్ కార్యాలయం నుండి ఇప్పటికీ సుమారు 20 సార్లు కేయూ భూముల కబ్జాలపై పోలీస్ స్టేషన్కు పోలీసు ఉన్నతాధికారులకు లేఖలు అందించబడినప్పటికీ వాళ్లపై కనీసం చర్యలు తీసుకోలేని అధికారులు భూములు కబ్జాల పాలవుతుండగా అధికారులకు అనుసంధానంగా వున్నవాళ్లకు సహకరిస్తూ కేయూలోని సామాన్య విద్యార్థులపై పోలీస్ అధికార బల ప్రయోగాన్ని ప్రదర్శిస్తూ విద్యార్థుల హక్కులను హరించి వేస్తున్నారని విద్యార్థులు బాధపడుతున్నారు.

ఉద్యమకారులపై ఉక్కుపాదం మోపుతున్న వీసీ..

తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్ర సాధన ఏర్పాటులో తమ జీవితాలను త్యాగం చేసుకున్న విద్యార్థులు వాళ్ల బ్రతుకుతెరువు కొరకు ఉన్నత చదువుల ఆశయాలను కాపాడుకోవాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తుండగా వాళ్ళ ఆశయాలకు అనుగుణంగా వాళ్ళ జీవితాలను మెరుగుపరచాల్సిన వీసీ రిజిస్ట్రార్లు పాలన అధికారులైన కొంతమంది అక్రమార్కుల సూచనల మేరకు ఉన్నత విద్యా కోసం ప్రయాస పడుతున్న పీహెచ్డీ ఆశావాహక విద్యార్థులను తీవ్రంగా అణిచివేయడమే కాకుండా వాళ్లను కనీసం మనుషుల్లాగా చూడకపోవడం వీసి రిజిస్ట్రార్ల అధికార అహంకారానికి దర్పణంలా మారిపోయింది. పీహెచ్డీ ఆశావాహక విద్యార్థులకు అడ్మిషన్లను ప్రసాదించాలని వేలసార్లు అధికారుల ముందు వాళ్ళ బాధను వ్యక్తం చేస్తుండగా అధికారులకు లేని ఇబ్బంది పోలీస్ అధికారికి ఎందుకు కలుగుతుందో అర్థం కావడం లేదు అంటూ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల కన్నా ముందే పోలీస్ అధికారి నేరుగా వాళ్ల ముందు చేరిపోయి అక్రమంగా అరెస్టులు చేస్తుండడమే కాకుండా అధికారుల మోజులో పడి పోలీస్ అధికారం ఉపయోగిస్తూ విద్యార్థుల జీవితాలను పాడుచేస్తున్నారని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ఎలాంటి తప్పు చేయని విద్యార్థులపై ఇంతలా అధికార జులం ప్రదర్శిస్తున్న అధికార వర్గం కేయూ వీసీ రిజిస్ట్రార్ లు అక్రమార్కుల అవినీతిపరుల కొమ్ముకాస్తుంటే మాత్రం వాళ్లపై ఎందుకు క్రిమినల్ చర్యలకు సాహసం చేయడం లేదంటూ విశ్వవిద్యాలయ విద్యార్థులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. అధికారులకు చట్టం ఏమైనా వాళ్ళ జేబులో చుట్టమా అంటూ సూటిగా నిలదీస్తున్నారు. తప్పు చేసిన అధికారి మోసం చేసిన అధికారి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులు ఎవడైనా శిక్షకు అర్హులేనంటూ మరీ ప్రత్యేకంగా విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడితే మరింత శిక్షలకు పాత్రులు అనే సంగతిని మర్చిపోకూడదంటూ హెచ్చరించారు.

అక్రమ పిహెచ్డీలు సక్రమం చేయడానికే గవర్నర్ కార్యక్రమం..

కేయూలో 2021 సంవత్సరంలో కేటగిరి 1 నోటిఫికేషన్ లో డిగ్రీ కళాశాల అధ్యాపకులకు అవకాశం లేని చోట అప్పుడు నిర్వహించబడిన ఇంటర్వ్యూలు పూర్తయ్యాక కేవలం వాళ్లకు సీట్లు కేటాయించడానికి మధ్య రాత్రి దొంగ ఆర్డర్ తీసి సుమారు 28 మంది డిగ్రీ కళాశాల అధ్యాపకులకు అక్రమంగా పిహెచ్డి ప్రవేశాలు కల్పించి ఫెలోషి విద్యార్థులకు తీవ్రంగా అన్యాయం చేసినందుకు గాను అట్టి అక్రమాలకు పాల్పడిన అధికారులను క్రిమినల్ చర్యలతో శిక్షించాల్సింది పోయి వాళ్ళ అక్రమ పద్ధతిలో పార్ట్ టైం పరిశోధన కొనసాగించిన డిగ్రీ కళాశాల అధ్యాపకులకు గవర్నర్ పట్టా ఇప్పిస్తే అవి పూర్తిగా సక్రమమై పోతాయని భావించిన అక్రమ అధికారుల ముఠా నేరుగా రాష్ట్ర గవర్నర్ ను రంగంలోకి దింపి అట్టహాసంగా కాన్వకేషన్ కార్యక్రమం చేపడుతూ అక్రమ పిహెచ్డి ల పరంపరం సక్రమం చేయడం కొరకు లక్షల రూపాయల యూనివర్సిటీ సొమ్మును దుబారాగా ఖర్చు చేస్తున్నారని స్పష్టంగా అర్థం అవుతుంది. అట్టి పీహెచ్డీ నోటిఫికేషన్ పై ఇప్పటికే కోర్టు నుండి "స్టే"ఆర్డర్ తీసుకొచ్చిన చల్ల అమరేందర్ రెడ్డి అనే విద్యార్థి కేయూ పీహెచ్డీ లపై కేసు వేసి కేటగిరి 1 పీహెచ్డీ అక్రమాలను నిలుపుదల చేసినట్లు హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ వాటిని భేకతారు చేస్తూ అక్రమ పీహెచ్డీలకు గవర్నర్ చేతుల మీదుగా అవార్డులు ఇప్పించడంలో కేయూ అధికారుల దుర్మార్గపు నిర్ణయం ఎంతటి మొద్దుబారిపోయిందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. దీనిపై బహిరంగ చర్చకు రావాలని పలువురు జర్నలిస్టులు అధికారులకు చాలా సందర్భాల్లో సవాల్ విసరగా అధికారులు చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సింది పోయి ప్రశ్నిస్తున్న వ్యక్తులపై మానసిక శారీరక ఆర్థిక దాడులకు పాల్పడుతున్నారని అధికారుల కుట్రలు అధికారుల కుకుతంత్రాలు స్పష్టం చేస్తున్నాయి. దాని కారణంగానే ఇప్పటివరకు పీహెచ్డీలకు సంబంధించిన అభ్యర్థుల జాబితాను గవర్నర్ చేతుల మీదుగా ఎవరెవరికి పట్టాలు ఇప్పిస్తున్నారో వాళ్ల జాబితాను గోల్డ్ మెడల్స్ జాబితాను ఇప్పటివరకు అధికారికంగా వెల్లడించకపోవడం విచిత్రమైన మోసమైనప్పటికీ విశ్వవిద్యాలయానికి గాని ప్రభుత్వాలకు గాని ఇంటలిజెన్స్ పోలీస్ నిఘా విభాగాలకు గాని అవార్డులకు సంబంధించిన వివరాలను వాటి నిధుల సమీకరణను నిధుల అప్రూవలను ఖర్చుల వివరాలను ఏమాత్రం తెలియపరచకుండా లక్షల కొద్ది రూపాయలను ఖర్చు చేస్తూ ఉన్నపాటుగా కార్యక్రమం నిర్వహించి ఎవరిని ఉద్ధరిద్దాం అనుకుంటున్నారో వీసీ రిజిస్ట్రార్లు ఇప్పటివరకు తెలిపింది లేదు.

అనుకూలం లేని వర్గాలను అణిచివేస్తున్న వీసీ..

తనకు అనుకూలమైన వర్గాలను అధికార పదవులలో కొనసాగిస్తూ వాళ్లంతా అక్రమార్కులని తెలిసినప్పటికిని ఇప్పటికి రెండు సంవత్సరాలుగా వాళ్లతోనే పాలన కొనసాగిస్తూ తనలో ఏమాత్రం నిజాయితీ లేదని తన పాలన ద్వారా బాహ్య సమాజానికి తెలియపరుస్తున్న వీసీ కేవలం 86 డాక్టర్ల కోసం లక్షల రూపాయలు దుబారగా ఎందుకు ఖర్చు చేస్తున్నారో ఎవరికి అంత చిక్కుడం లేదు. కంట్రోలర్ కట్ల రాజేందర్ ను మాజీ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డిని, ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంను అడ్డం పెట్టుకొని కాన్వకేషన్ రూపంలో దోపిడి కొనసాగిస్తున్నారని విశ్వవిద్యాలయంలో విపరీతమైన ప్రచారం నడుస్తుందని విద్యార్థులు చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా విద్యార్థులు తీసుకోబోతున్న గోల్డ్ మెడల్స్ ఏ ఏ సంవత్సరంలో ఎవరికి వచ్చినాయో తెలియనీయకుండా గోప్యంగా ఉంచడంలో కేయూ అధికారుల ఆంతర్యం ఏమిటంటే విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఒకవైపు అత్యంత రహస్యమైన గూడుపుఠానీ నడుపుతూ పైకి సాధారణ సామాజిక వర్గాలను పూర్తిస్థాయిలో అణిచివేయడం దేనికోసమో కేయూ వీసి శ్వేత పత్రం రూపంలో సమాధానం చెప్పాలని కేయూ మేధావులు డిమాండ్ చేస్తున్నారు. యూనివర్సిటీలో పేరుకుపోయిన జటిలమైన సమస్యలను పక్కదారి పట్టించడానికే ఈ కాన్వకేషన్ గవర్నర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. అవినీతి ఆరోపణలు ఉన్న ముఖ్య అధికారులను పదవులలో తిరిగి కొనసాగించడానికి ఈ కాన్వకేషన్ కార్యక్రమం వాళ్లకు సహాయపడడానికి,ఉపయోగించుకోవడం కోసం అంతర్గత ప్రణాళిక లెక్కలను కనపరచుకుంటున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విశ్వవిద్యాలయంలో ఒక వైపు సూపర్ న్యూమరరి పీహెచ్డీ ఆశావాహక విద్యార్థులు మరోవైపు పార్ట్ టైం లెక్చరర్లు ఇంకోవైపు కాంట్రాక్టు అధ్యాపకులు పాఠాలు చెప్పకుండా ధర్నాల మీద ధర్నాలు చేస్తుంటే వీసీ రిజిస్ట్రార్లు వాళ్లకు ఏం పట్టదు అన్నట్లుగా రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడెల్ వాయించుకుంటూ ఆనందపడినట్లుగా కేయూ అధికారుల ప్రవర్తన కలదు అంటూ ఇది వాస్తవమని విద్యార్థి సంఘాలు నిలదీస్తున్నాయి. ఈ విధంగా కేయూలో జరుగుతున్న విద్యార్థి ధర్నాలకు అధ్యాపకుల ధర్నాలకు ఆయిన దానికి కాని దానికి పోలీసుల స్మరణ చేస్తున్న కేయూ అధికారులు ఓరల్ సమాచారంతో అధ్యాపకులను పీహెచ్డీ ఆశవాక అభ్యర్థులను తీవ్రంగా అణిచివేస్తున్నారని దానికి సహకరిస్తున్న పోలీసులు బాల కేటాయించిన రెండెకరాల భూమిని కాకుండా సుమారు 10 ఎకరాల భూమిని కబ్జా చేసుకుని రోడ్లమీద రోడ్లు వేసుకుంటూ కేయూ భూములను కబ్జాలు చేస్తుండగా కేయూ వీసీ,రిజిస్ట్రార్లు కళ్ళున్న కబోదుల వలె చోద్యం చూస్తున్నారు అని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నారు. అధికారులే భూకబ్జాదారులతో భూములు కబ్జాలు చేయిస్తూ వాటిని కాపాడుతున్నట్లుగా నటిస్తున్న నటనకు ఆస్కార్ అవార్డులు ఇచ్చిన తక్కువేనని విద్యార్థులు హెచ్చరిస్తున్నారు.వీసీ సూచన మేరకే పోలీసు అధికారులు కేయూలో మత ఉన్మాదుల కొమ్ముకాస్తున్నారని అధికారుల పాలన స్పష్టంగా తెలియజేస్తుందంటూ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా కేయూలో అధికార దుర్వినియోగ పాలన కొనసాగుతూ సామాన్యుల జీవితాలపై పోలీసులచే ఉక్కు పాదం మోపపడుతూ సామాన్యుల హక్కుల హరించి వేయబడుతున్నాయని బయటి సమాజం బలంగా నమ్ముతుంది.

కేయూలో అక్రమార్కులకు వీసి అండ అతి త్వరలో...



5 అంతస్తుల భవనానికి రక్షణగా టౌన్ ప్లానింగ్..!?

పార్కింగ్, రోడ్డు ఆక్రమణ, నాలా, సెట్ బ్యాక్ నిబంధనల పై చర్యలు శూన్యం.
17-2-358/11/2 నంబర్‌కు మంజూరైన అనుమతులు ఏమిటి.. ?

గ్రేటర్ వరంగల్, నవంబర్ 26 (జై భీమ్ న్యూస్)



గ్రేటర్ వరంగల్ నగరంలో టౌన్‌ప్లానింగ్ విభాగం పనితీరు, పర్యవేక్షణ తీరుపై మరోసారి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉర్సుగుట్ట సమీపంలోని నాని గార్డెన్ పక్కన నిర్మాణంలో ఉన్న ఐదు అంతస్తుల భవనంపై ఇప్పటికే పలు వార్తా కథనాలు వెలువడిన విషయము తెలిసినదే, ఇట్టి వ్యవహారంపై గ్రేటర్‌లో జోరుగా చర్చలు సాగుతున్నప్పటికీ అధికారులు చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. సదరు భవన నిర్మాణంలో నాల, రహదారికి అవసరమైన స్థలం, పార్కింగ్, సెట్‌బ్యాక్‌లు, నిబంధనలు పాటించడం లేదనేది బహిరంగ రహస్యమే. 17-2-358/11/2 భవన అనుమతి నంబర్‌కు సంబంధించి ఎన్ని అంతస్తులకు అనుమతి మంజూరు చేశారు? ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణం ఆమోదించిన ప్లాన్‌కు అనుగుణంగా ఉందా? అన్న వివరాలను అధికారులు వెల్లడించాల్సి ఉంది.

వరుస కథనాలైనా చలనం లేదా...?

ఐదు అంతస్తుల భవనం నిర్మాణం జరుగుతున్నా టౌన్‌ప్లానింగ్ అధికారులు, టీపీవోలు, సిటీ ప్లానర్ పర్యవేక్షణ లేకపోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిర్మాణ అనుమతులు జారీ చేసిన అధికారి ఎవరు? ఇప్పటివరకు ఎన్నిసార్లు తనిఖీలు నిర్వహించారు? ఉల్లంఘనలు గుర్తించారా? గుర్తిస్తే ఎలాంటి చర్యలు తీసుకున్నారు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కమిషనర్, సిటీ ప్లానర్ తక్షణమే స్పందించి భవన నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని పలువురి భావిస్తున్నారు,నగర వ్యాప్తంగా నిర్మాణాలపై పర్యవేక్షణ పెంచాలని అభివృద్ధి చెందుతున్న మహానగరంలో పట్టణ ప్రణాళిక నిబంధనలు కాగితాలకే పరిమితం కాకుండా అమలులో ఉండేలా చూడాలని నగరవాసులు భావిస్తున్నారు.

కాకతీయ యూనివర్సిటీ 24వ స్నాతకోత్సవానికి సర్వం సిద్ధం!

నవంబర్ 28న నిర్వహణ.. 408 మందికి బంగారు పతకాల ప్రదానం
91 మంది పరిశోధకులకు పీహెచ్‌డీ పట్టాలు..
ముఖ్య అతిథిగా పద్మశ్రీ డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి



కేయూ క్యాంపస్, 26 నవంబర్ (జై భీమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయం 24వ స్నాతకోత్సవ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి వెల్లడించారు. ఈ నెల 28న (శనివారం) ఉదయం 9.25 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు యూనివర్సిటీ ఆడిటోరియంలో స్నాతకోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.గురువారం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ఓఎస్డీ ఆచార్య బి. వెంకట్రామరెడ్డి, పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్లతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. 2022 నుంచి 2025 విద్యా సంవత్సరాలకు సంబంధించిన డిగ్రీ పట్టాలను ఈ వేదుకలో ప్రదానం చేయనున్నారు.ఈ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన సైయంట్ సంస్థ వ్యవస్థాపకులు, పద్మశ్రీ డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానుండగా, విశ్వవిద్యాలయ ఛాన్సలర్, తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అధ్యక్షత వహించనున్నారు. గవర్నర్ ఉదయం 11 గంటలకు హాజరుకానున్నారు.

408 మందికి బంగారు పతకాలు

విద్యా ప్రతిభ కనబరిచిన 408 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేయనున్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు వివిధ దాతలు, సంస్థలు 105 బంగారు పతకాలను ఏర్పాటు చేసినట్లు ఉపకులపతి తెలిపారు. అదేవిధంగా 91 మంది పరిశోధకులకు పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం చేయనున్నారు.ప్రోటోకాల్ ప్రకారం అకడమిక్ సెనేట్ సమావేశం, గ్రూప్ ఫొటో, అకడమిక్ ప్రొసెషన్‌తో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. జాతీయ గీతం, జాతీయ గేయం, తెలంగాణ గీతం ఆలాపన అనంతరం ఛాన్సలర్ అనుమతితో స్నాతకోత్సవం ప్రారంభమవుతుంది. ముఖ్య అతిథి ప్రసంగం, పతకాల ప్రదానం తదితర కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 12.45 గంటలకు వేడుక ముగియనుంది.

12 కమిటీల ఏర్పాటు

స్నాతకోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు 151 మంది సభ్యులతో 12 కమిటీలను ఏర్పాటు చేసినట్లు వీసీ వివరించారు. స్టీరింగ్, రిసెప్షన్‌తో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించే కమిటీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే అధికారులు, అధ్యాపకులు, ఉద్యోగులు, కమిటీ సభ్యులు తప్పనిసరిగా తెల్లని దుస్తులు ధరించాలని సూచించారు. ప్రతి డిగ్రీ అభ్యర్థితో పాటు ఒకరికి మాత్రమే సహాయక వ్యక్తిగా అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఆహ్వానితులు, అధికారులు, సిబ్బంది నిర్దేశించిన ప్రోటోకాల్‌ను కచ్చితంగా పాటించాలని కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

సామాజిక న్యాయం, సమానత్వానికి రాజ్యాంగమే మార్గదర్శి

రాజ్యాంగ విలువలను ఆచరిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి
కేయూ వీసీ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి





కేయూ క్యాంపస్, 26 నవంబర్ (జై భీమ్ న్యూస్)

భారత రాజ్యాంగం కేవలం ఒక న్యాయపరమైన పత్రం మాత్రమే కాదని, సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, అణగారిన వర్గాల అభ్యున్నతికి మార్గదర్శకమని కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగ ఆదర్శాలను ఆచరిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుత పౌరులుగా సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగ సెమినార్ హాల్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు రాజ్యాంగమే పునాది అని, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మౌలిక విలువలు ప్రతి పౌరుడి జీవితంలో ప్రతిబింబించాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో ముఖ్య ఉపన్యాసం చేసిన విశ్వవిద్యాలయ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. సుదర్శన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని, అయితే దాని అమలులోనే లోపాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగాన్ని గౌరవించడం అంటే కేవలం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించడం మాత్రమే కాదని, అది నిర్దేశించిన విలువలను మన ఆలోచనలు, ఆచరణలో ప్రతిబింబింపజేయడమే నిజమైన గౌరవమని అన్నారు.అనంతరం సభికులందరితో రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ స్టడీస్ సెంటర్ సంయుక్త సంచాలకులు డాక్టర్ పి. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజుతో పాటు పలువురు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతాంగ, కార్మిక సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలం

ఎంఎస్‌పీకి చట్టబద్ధత కల్పించాలి.. నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి
కాళోజీ సెంటర్‌లో రైతు, కార్మిక సంఘాల నిరసన



హనుమకొండ, 26 నవంబర్ (జై భీమ్ న్యూస్)

రైతాంగ, కార్మిక సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నాయకులు విమర్శించారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) చట్టబద్ధంగా కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం లాభదాయకమైన ధరలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. నవంబర్ 26న దేశవ్యాప్త పిలుపులో భాగంగా కాళోజీ సెంటర్‌లో జిల్లా రైతు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రైతులకు సమగ్ర రుణమాఫీ అమలు చేయాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.25 లక్షల పరిహారం అందించాలని, పంటల బీమా, వృద్ధాప్య పింఛన్ సదుపాయాలు కల్పించాలని కోరారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను విరమించుకోవాలని, రైతుల భూ హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రతను కాపాడాలని, ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపసంహరించుకోవాలని కోరారు. కరువు, పంట నష్టాలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు పరిహారం, సాగునీరు, తాగునీరు, పశుగ్రాసం అందించాలని విజ్ఞప్తి చేశారు. డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గొడుగు వెంకట్ అధ్యక్షత వహించగా, ఎస్‌కేఎం జిల్లా కన్వీనర్ ఎన్. రెడ్డి హంసారెడ్డి, సారంపెల్లి వాసుదేవరెడ్డి, రాగుల రమేష్, ఎం. సావిత్రి, సుంచు రాజేందర్, ఎం. రమాదేవి, ఓరుగంటి సాంబయ్య తదితర రైతు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకునే ఆత్మీయ భరోసా..





ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా
అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ: కొండా సురేఖ
డిసెంబర్ 18లోగా నమోదు పూర్తి చేయాలి
కలెక్టర్ సత్య శారద

వరంగల్, నవంబర్ 26 (జై భీమ్ న్యూస్)

కుటుంబ పెద్దను కోల్పోయిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని మాజీ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంలో నమోదు చేసుకుని రూ.5 లక్షల జీవిత బీమా రక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 40వ డివిజన్ ఉర్సు కరీమాబాద్ సీఆర్‌సీ భవనంలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్నతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ పెద్దను కోల్పోయినప్పుడు పిల్లల చదువులు, కుటుంబ పోషణకు ఇబ్బందులు ఎదురవుతాయని, అలాంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ఆర్థిక అండగా నిలవడమే ఈ పథకం ఉద్దేశమని తెలిపారు. బీమా ప్రీమియం కోసం ప్రభుత్వం ఏటా సుమారు రూ.500 కోట్లు వెచ్చిస్తోందని వెల్లడించారు.బీమా నమోదు సమయంలో నామినీ వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయించుకోవాలని, మొబైల్‌కు వచ్చే ధ్రువీకరణ సందేశాన్ని భద్రపరుచుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 24 నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో సుమారు నాలుగు లక్షల కుటుంబాలకు పథకం ప్రయోజనం అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 18లోగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని, కుటుంబ పెద్దలు ఆధార్, రేషన్ కార్డులతో నేరుగా నమోదు కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. మధ్యవర్తులను ఆశ్రయించవద్దని స్పష్టం చేశారు.జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ ప్రతి నమోదు కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, ఐదు కేంద్రాలకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అవసరాన్ని బట్టి అదనపు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, బల్దియా ఉప కమిషనర్ ప్రసన్న రాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు.

మహిళా హక్కులకు రాజ్యాంగమే రక్షణ

అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలి
కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్





కేయూ క్యాంపస్, 26 నవంబర్ (జై భీమ్ న్యూస్)

కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా పీజీ కళాశాలలో 77వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ మహిళల హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయానికి భారత రాజ్యాంగం బలమైన పునాది అని అన్నారు. మహిళా కళాశాలలో హాస్టల్ నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి తోడ్పడాలని సూచించారు. ప్రత్యేక వక్త బైరపాక జయాకర్ రాజ్యాంగంలోని 14, 15, 16 అధికరణలు కల్పించిన హక్కులు, సమానత్వంపై వివరించారు.ఈ సందర్భంగా అడ్వకేట్ వెంకటరత్నం రూ.35 వేల విలువైన రాజ్యాంగ పుస్తకాలను 200 మంది విద్యార్థినులకు పంపిణీ చేశారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీల విజేతలకు కలెక్టర్ బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షత వహించగా, ప్రిన్సిపాల్ పి. నిర్మల, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలి
ఆచార్య గాదె సమ్మయ్య

కేయూ క్యాంపస్, నవంబర్ 26 (జై భీమ్ న్యూస్)





కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య గాదె సమ్మయ్య డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, 1949 నవంబర్ 26న రాజ్యాంగ పరిషత్ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని, 1950 జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిందని వివరించారు. రాజ్యాంగం దేశ పౌరులకు సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను అందించిందన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మహిళలకు ఆస్తి, వివాహం, విడాకులు, దత్తత వంటి అంశాల్లో సమాన హక్కులు కల్పించేందుకు హిందూ కోడ్ బిల్లు ద్వారా అంబేద్కర్ చేసిన కృషిని గుర్తుచేశారు. కులవివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలను తొలగించేందుకు రాజ్యాంగ విలువలపై ప్రజల్లో చైతన్యం పెరగాలని అన్నారు. హక్కులను వినియోగించుకోవడంతో పాటు పౌర బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. సుజాత, పరిశోధక విద్యార్థులు, ఫార్మసీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ రాజ్యాంగ విలువలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

అనారోగ్యంతో బాధపడుతున్న మాదిగ మేరీని పరామర్శించిన రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి భరత్ భూషణ్

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

అనారోగ్యంతో బాధపడుతూ ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాదిగ మేరీని రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి భరత్ భూషణ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో జీఎం ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంట్ మహబూబ్‌నగర్ రిటైర్డ్ అధికారి బాబురావు, జీహెచ్ఎంసీ రిటైర్డ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ దున్నె యాదగిరి, రాజ్యాంగ హక్కుల సమితి బాలాజీనగర్‌కు చెందిన మహంకాళి భిక్షాలు పాల్గొన్నారు. అనారోగ్య సమయంలో బాధితులను పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించడం మానవీయ విలువలకు నిదర్శనమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



బాల్యవివాహాల నిర్మూలనకు పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు

నవంబర్ 27న అంతర్జాతీయ అవగాహన దినోత్సవం.. అన్ని ఉన్నత పాఠశాలల్లో పోస్టర్ల ప్రదర్శన, విద్యార్థులకు అవగాహన

వరంగల్, 26 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

బాల్యవివాహాలు, చిన్న వయస్సులో జరిగే వివాహాలు, బలవంతపు వివాహాల నిర్మూలనే లక్ష్యంగా వరంగల్ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ వారి ఆదేశాల మేరకు "మిషన్ బాల్ సురక్షా అండ్ న్యాయ -- 2026" కార్యక్రమంలో భాగంగా నవంబర్ 27వ తేదీన అంతర్జాతీయ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి జిల్లాలోని అన్ని మండల విద్యాధికారులు (ఎంఈఓలు), ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. జిల్లాలోని ప్రతి ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాల నిర్మూలనకు సంబంధించిన అవగాహన పోస్టర్లను పాఠశాల నోటీసు బోర్డులతో పాటు విద్యార్థులకు స్పష్టంగా కనిపించే ప్రముఖ ప్రదేశాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, బాలల హక్కులు, విద్య ప్రాముఖ్యత, బాల్యవివాహాల నివారణ ఆవశ్యకతపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల భాగస్వామ్యంతో పాఠశాల స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే పాఠశాలల్లో పోస్టర్లు ప్రదర్శించిన ఫోటోలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన దృశ్యాలను స్పష్టంగా చిత్రీకరించి, సంబంధిత ఫోటోలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ మండల విద్యాధికారుల



ద్వారా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, అమలు నివేదికలను డిసెంబర్ 1, 2026వ తేదీలోగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని పేర్కొన్నారు. మండల విద్యాధికారులు తమ పరిధిలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో కార్యక్రమం సమర్థవంతంగా అమలయ్యేలా పర్యవేక్షించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్దిష్ట గడువులోగా నివేదికలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల్యవివాహాల నిర్మూలన అనేది సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాలల భవిష్యత్తు, విద్య, హక్కుల పరిరక్షణకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొంటూ ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రశాంత్ రెడ్డి ఆదేశించారు.

ఆపదలో ఆపద్బాంధవుడు.. 71 మంది ప్రాణాలు కాపాడిన రాంకోటి!

డ్రైవర్‌కు ఫిట్స్ రావడంతో అప్రమత్తమై బస్సును నిలిపిన ప్రయాణికుడు.. మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు

హన్మకొండ, నవంబర్ 26, 2026 (జై భీమ్ న్యూస్)

ఆపద సమయంలో ఆందోళన చెందకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించి 71 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన బనోత్ రాంకోటి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. కాజీపేట సమీపంలో టీజీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఏర్పడగా, వెంటనే స్పందించిన రాంకోటి చాకచక్యంగా బస్సును నిలిపివేసి పెను ప్రమాదాన్ని నివారించారు. ఆయన చూపిన ధైర్యసాహసాలపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. గురువారం వరంగల్ డిపో-2 పరిధికి చెందిన టీజీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ జేబీఎం ఎక్స్‌ప్రెస్ బస్సు (నంబర్ టీజీ03టి1550) హనుమకొండ నుంచి ఉప్పల్ క్రాస్ రోడ్‌కు 71 మంది ప్రయాణికులతో బయలుదేరింది. మధ్యాహ్నం సుమారు 2:15 గంటల సమయంలో కాజీపేటలోని డీజిల్ కాలనీ సమీపానికి చేరుకోగానే బస్సు డ్రైవర్ పి.రాజు (బి/3152)కు అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో స్టీరింగ్‌పై పడిపోతున్న పరిస్థితి ఏర్పడింది. డ్రైవర్ పరిస్థితిని గమనించిన కండక్టర్ బి.విజయ్ వెంటనే అప్రమత్తమై డ్రైవర్‌ను పైకి లేపి బస్సును నియంత్రించేందుకు, బ్రేకులు వేయించేందుకు ప్రయత్నించారు. ఇదే సమయంలో బస్సులో ప్రయాణిస్తున్న బనోత్ రాంకోటి ప్రమాద తీవ్రతను గుర్తించి ఏమాత్రం ఆలస్యం చేయకుండా డ్రైవర్ సీటు వద్దకు చేరుకున్నారు. వెంటనే బ్రేకులు వేసి బస్సును సురక్షితంగా నిలిపివేశారు. దీంతో బస్సులో ఉన్న 71 మంది ప్రయాణికులతో పాటు రహదారిపై వెళ్తున్న ఇతర వాహనదారులు కూడా ప్రమాదం నుంచి తృటిలో బయటపడ్డారు. కాగా, బనోత్ రాంకోటి గతంలో జేఎన్ డిపోలో ఐటీఐ అప్రెంటిస్‌గా పనిచేసినట్లు తెలిసింది. ఆర్టీసీ బస్సులపై కొంత అవగాహన ఉండటంతో పాటు, క్లిష్ట పరిస్థితుల్లో ధైర్యంగా స్పందించడం ఆయనకు కలిసివచ్చింది. ఆయన చూపిన అపారమైన సమయస్ఫూర్తి, మానవత్వం 71 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడటంలో కీలకంగా నిలిచాయి. సమాచారం అందుకున్న కాజీపేట ఏసీపీ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని అస్వస్థతకు గురైన డ్రైవర్ పి.రాజును చికిత్స నిమిత్తం రోహిణి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో ప్రయాణికులెవరూ గాయపడలేదని అధికారులు తెలిపారు. వరంగల్ డిపో-2 డిపో మేనేజర్ కూడా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ ఘటనపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆపద సమయంలో ఏమాత్రం భయపడకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించి 71 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన బనోత్ రాంకోటి అభినందనీయుడని పేర్కొన్నారు. ఆయన చూపిన ధైర్యం, సమయస్ఫూర్తి, మానవత్వం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ప్రశంసించారు. ఒక్క క్షణం ఆలస్యం జరిగినా పెను ప్రమాదం జరిగే అవకాశం ఉన్న సమయంలో రాంకోటి చూపిన తెగువ 71 కుటుంబాల్లో ఆనందాన్ని నిలిపింది. ఆపదలో ఆదుకునే మనసుంటే సామాన్యుడు సైతం అసాధారణ వ్యక్తిగా నిలుస్తాడనే విషయాన్ని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ - 2026కు సర్వం సిద్ధం

డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ సదస్సు
ప్రపంచ స్థాయి పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక వేదిక

హన్మకొండ, 26 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయి పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా, పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రంగా, సాంకేతిక ఆవిష్కరణలకు వేదికగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2026కు సర్వం సిద్ధమైంది. డిసెంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో మూడు రోజుల పాటు ఈ అంతర్జాతీయ సదస్సు జరగనుంది. 'రైజింగ్ టుగెదర్' అనే నినాదంతో నిర్వహించనున్న ఈ సదస్సు ద్వారా తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక, ఆర్థిక, సాంకేతిక సామర్థ్యాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేయనున్నారు. దేశంలోనే అతిపెద్ద బహుళ రంగాల ఎక్స్‌పోగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా రక్షణ రంగంలో భారతదేశ సామర్థ్యాన్ని చాటిచెప్పే రక్షా ఎక్స్‌పో--2026, వాతావరణ మార్పులపై చర్చించేందుకు క్లైమేట్ చేంజ్ కాన్‌క్లేవ్, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించే స్టార్టప్ షోకేస్, విద్యారంగ భవిష్యత్తును ఆవిష్కరించే ఎడ్యుకేషన్ కాన్‌క్లేవ్, వినోద రంగంలో సృజనాత్మకతను చాటిచెప్పే ఇండియా జాయ్ వంటి ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ల (జీసీసీ) కేంద్రంగా, ప్రపంచ వ్యాక్సిన్ ఉత్పత్తిలో కీలక ప్రాంతంగా, ఏరోస్పేస్, తయారీ రంగాలకు ప్రధాన గమ్యస్థానంగా అంతర్జాతీయ పెట్టుబడిదారులకు పరిచయం చేయనున్నారు. అంతరిక్ష పరిశోధనలు, రక్షణ రంగ విమానాలు, విడిభాగాల తయారీ, సెమీకండక్టర్ల ఉత్పత్తి, డ్రోన్లు, జెట్ ఇంజిన్లు, సముద్ర నిఘా, సరిహద్దు రక్షణ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లో తెలంగాణకు ఉన్న అవకాశాలను ప్రదర్శించనున్నారు. అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం, స్కైరూట్ సంస్థ రూపొందించిన విక్రమ్ రాకెట్, ఏరోస్పేస్ తయారీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రక్షణ రంగానికి అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఈ సదస్సులో ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు ప్రపంచ ప్రసిద్ధి పొందిన మేడారం సమ్మక్క--సారలమ్మ మహాజాతర విశిష్టతను కూడా ప్రచార కార్యక్రమాల్లో ప్రతిబింబించనున్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న పారిశ్రామిక మౌలిక సదుపాయాలు, పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు, సాంకేతిక అభివృద్ధికి ఉన్న అవకాశాలు, వివిధ రంగాల్లో సాధిస్తున్న ప్రగతిని అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేయడం ఈ గ్లోబల్ సమ్మిట్ ప్రధాన ఉద్దేశంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, సాంకేతిక నిపుణులు, స్టార్టప్ సంస్థలు, వివిధ రంగాల ప్రతినిధులకు ఈ సదస్సు ఒక అంతర్జాతీయ వేదికగా నిలవనుంది. మొత్తంగా 'రైజింగ్ టుగెదర్' నినాదంతో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్--2026 రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలు, పారిశ్రామిక అభివృద్ధికి కీలక కేంద్రంగా పరిచయం చేసే దిశగా నిర్వహిస్తున్న ముఖ్యమైన కార్యక్రమంగా నిలవనుంది.



ఉద్యోగ సాధనే లక్ష్యంగా ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు ముందుకు సాగాలి

పట్టుదల, ప్రణాళికాబద్ధమైన కృషితో విజయం సాధించాలి
పుల్లూరు సుధాకర్, డాక్టర్ చిర్ర రాజు





కేయూ క్యాంపస్, 26 నవంబర్ (జై భీమ్ న్యూస్)

ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు ప్రభుత్వ ఉద్యోగ సాధనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళికాబద్ధంగా చదివి విజయం సాధించాలని కాకతీయ విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు పుల్లూరు సుధాకర్, డాక్టర్ చిర్ర రాజు సూచించారు.కాకతీయ విశ్వవిద్యాలయ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టడీస్ సెంటర్, సమీక్ష ఐఏఎస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో పోలీస్ ఉద్యోగ అభ్యర్థుల కోసం నిర్వహించిన గ్రాండ్ టెస్ట్‌ను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ చిర్ర రాజు మాట్లాడుతూ.. ఒకప్పుడు తమ తరం తెలంగాణ ఉద్యమం ద్వారా ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిందని, ప్రస్తుతం యువత ముందున్న ప్రధాన లక్ష్యం ప్రభుత్వ ఉద్యోగ సాధన కావాలని అన్నారు. నిరంతర కృషి, పట్టుదలతో చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు.పుల్లూరు సుధాకర్ మాట్లాడుతూ.. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రశ్నపత్రాల సరళిని అర్థం చేసుకొని ప్రామాణిక పుస్తకాలను అధ్యయనం చేయాలని సూచించారు. అభ్యర్థులకు నాణ్యమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందించేందుకు అంబేద్కర్ స్టడీస్ సెంటర్ ఆధ్వర్యంలో కోచింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీస్ సెంటర్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పుల్లా శ్రీనివాస్, సమీక్ష ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ పుల్లా కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక ప్రచార దినాలు

ఈ నెల 28, 29 తేదీలతో పాటు డిసెంబర్ 5, 6 తేదీల్లో ప్రత్యేక కార్యక్రమాలు
అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హన్మకొండ, నవంబర్ 26 (జై భీమ్ న్యూస్)



వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితా నూతన రూపకల్పనలో భాగంగా హనుమకొండ జిల్లాలో ప్రత్యేక ప్రచార దినాలను నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. 2026 నవంబర్ 1వ తేదీని అర్హత తేదీగా నిర్ణయించి చేపట్టిన ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియలో భాగంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10వ తేదీ వరకు అభ్యర్థనలు, అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లాలోని పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల కోసం నిర్దేశించిన ప్రతి పోలింగ్ కేంద్రంలో రెండు విడతలుగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొదటి విడతలో నవంబర్ 28, 29 తేదీల్లో, రెండవ విడతలో డిసెంబర్ 5, 6 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలను నిర్వహించనున్నారు. ఈ ప్రత్యేక ప్రచార దినాల్లో పట్టభద్రులు తమకు నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ముసాయిదా ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల జాబితాలో పేరు నమోదు కాని అర్హులైన పట్టభద్రులు నిర్దిష్ట నమూనా-18 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా ఓటర్ల జాబితాకు సంబంధించి అభ్యంతరాలు, మార్పులు, చేర్పుల కోసం నిర్దిష్ట నమూనా-7, నమూనా-8 ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చని వెల్లడించారు. ప్రత్యేక ప్రచార దినాల్లో సంబంధిత సహాయ ఓటర్ల నమోదు అధికారులు, నియమిత అధికారులు నిర్దేశించిన పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని తెలిపారు. పట్టభద్రులు తమ సందేహాలను అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవడంతో పాటు అవసరమైన దరఖాస్తులు, అభ్యంతరాలను సమర్పించవచ్చని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో అర్హత కలిగిన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముసాయిదా ఓటర్ల జాబితాను తప్పనిసరిగా పరిశీలించుకుని తమ పేర్లు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ స్థానం కల్పించేలా గరిష్ట సంఖ్యలో పట్టభద్రులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

అనుమతులు లేకుండా బోర్లు వేస్తే కఠిన చర్యలు..

కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హెచ్చరిక



హన్మకొండ, నవంబర్ 26 (జై భీమ్ న్యూస్)

అనుమతులు లేకుండా బోర్‌వెల్లు వేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి హెచ్చరించారు. నివాస గృహాలు, వ్యవసాయ అవసరాలు మినహా కమర్షియల్ సంస్థలు, వాణిజ్య సముదాయాలు, పరిశ్రమల కోసం బోర్‌వెల్లు ఏర్పాటు చేసుకునే వారు తప్పనిసరిగా భూగర్భ జల శాఖ నుంచి ముందస్తు అనుమతులు పొందాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా కొత్తగా బోర్లు వేయడం, భూగర్భ జలాలను అక్రమంగా వెలికితీయడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో బోర్‌వెల్ అనుమతులు, భూగర్భ జలాల వినియోగం తదితర అంశాలపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కమర్షియల్ సంస్థలు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాలు బోర్‌వెల్లు ఏర్పాటు చేసుకోవాలంటే భూగర్భ జల శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను అన్ని శాఖల అధికారులు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. రిగ్ వాహనాల యజమానులు కూడా ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా కొత్తగా బోర్‌వెల్లు వేయకూడదని స్పష్టం చేశారు. అదేవిధంగా బల్క్ వాటర్ సరఫరాదారులు అనుమతులు లేకుండా భూగర్భ జలాలను వెలికితీసి విక్రయించకూడదని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం జరిమానాలు విధించడంతోపాటు సంబంధిత బోర్‌వెల్లు, పరికరాలను సీజ్ చేసే అధికారం అధికారులకు ఉంటుందని తెలిపారు. ఈ విషయంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వర్షపు నీటిని వృథా చేయకుండా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, తద్వారా భూగర్భ జలమట్టం పెరిగేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత, జడ్పీ సీఈవో శేషాద్రి, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా భూగర్భ జల అధికారి శైలశ్రీ మల్లికా దేవి, అసిస్టెంట్ హైడ్రోజియాలజిస్ట్ రవీందర్, అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ రవళి, పలువురు జిల్లాస్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, రిగ్ వాహనాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన యువతకు నైపుణ్య శిక్షణతో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలి

ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో



ములుగు, 26 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

గిరిజన, గ్రామీణ ప్రాంతాల యువతకు నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి, వారికి మెరుగైన ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో సంబంధిత అధికారులకు సూచించారు. గిరిజన యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దేందుకు ఐటీడీఏ ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఐటీడీఏ పీఓ ఆదేశాల ప్రకారం ఏపీఓ (జనరల్) రాంబాబు ములుగు మండల కేంద్రంలోని శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అక్కడ నిర్వహిస్తున్న వివిధ నైపుణ్య శిక్షణ కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్, టైలరింగ్ తదితర కోర్సులకు సంబంధించిన శిక్షణ తరగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శిక్షణ పొందుతున్న యువతీ యువకులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న శిక్షణ విధానం, అభ్యాస పద్ధతులు, కోర్సుల ద్వారా లభించే ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శిక్షణలో ప్రతి ఒక్కరూ పూర్తి నైపుణ్యం సాధించి, భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు పొందడంతో పాటు స్వయం ఉపాధి రంగంలోనూ స్థిరపడేలా కృషి చేయాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా అభ్యర్థులకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. శిక్షణ పొందిన వారిని కేవలం సర్టిఫికెట్లకే పరిమితం చేయకుండా, వారికి తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అవసరమైన మార్గదర్శకత్వం, సహకారం అందించాలని శిక్షణ కేంద్ర సిబ్బందికి సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంతో అవసరమని, యువత తమకు అందుబాటులో ఉన్న శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. శిక్షణ కేంద్రాల్లో కోర్సుల నిర్వహణ, బోధనా ప్రమాణాలు, శిక్షణార్థుల హాజరు, వారి అభ్యాస పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేడీఎం కొండలరావు, ములుగు వైటీసీ సెంటర్ మేనేజర్ కొల్లూరి క్రాంతి కుమార్, శిక్షణ కేంద్ర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు ఉచిత ఇంటర్వ్యూ శిక్షణ

ప్రధాన పరీక్షలో అర్హత సాధించిన వారికి తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక అవకాశం

ఫిబ్రవరి 1, 2027 వరకు దరఖాస్తుల స్వీకరణ

హన్మకొండ, నవంబర్ 26 (జై భీమ్ న్యూస్)

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో కృషి చేస్తున్న అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. సివిల్ సర్వీసెస్ ప్రధాన పరీక్ష--2026లో అర్హత సాధించిన అభ్యర్థులకు తుది ముఖాముఖి పరీక్షలో మెరుగైన ప్రతిభ కనబరిచేందుకు ఉచిత శిక్షణతో పాటు ప్రత్యేక మార్గదర్శకత్వం అందించేందుకు ఏర్పాట్లు చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్, హైదరాబాద్ ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. ప్రధాన పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలో అవసరమైన నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు ఉన్నత స్థాయి అధికారుల అనుభవాల ద్వారా సరైన మార్గదర్శకత్వం కల్పించడం ఈ శిక్షణ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ శిక్షణలో భాగంగా సీనియర్ అధికారులతో ముఖాముఖి సంభాషణలు నిర్వహించడంతో పాటు పదవీ విరమణ పొందిన, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న భారత పరిపాలనా సేవ, భారత పోలీసు సేవ, భారత విదేశాంగ సేవ, భారత రెవెన్యూ సేవలకు చెందిన అధికారులతో ప్రత్యేక మార్గదర్శకత్వం అందించనున్నారు. అంతేకాకుండా ప్రత్యక్షంగా, అంతర్జాలం ద్వారా నమూనా ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థుల ప్రతిభను మెరుగుపరిచేలా శిక్షణ ఇవ్వనున్నారు. ప్రతి అభ్యర్థికి వ్యక్తిగత స్థాయిలో ప్రత్యేక శిక్షణ, సలహాలు, సూచనలు అందించనున్నారు. సివిల్ సర్వీసెస్ ప్రధాన పరీక్ష--2026లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. దరఖాస్తుల స్వీకరణ నవంబర్ 25, 2026 నుంచి ప్రారంభమైందని, దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఫిబ్రవరి 1, 2027గా నిర్ణయించినట్లు అధికారులు వెల్లడించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సివిల్ సర్వీసెస్ ప్రధాన పరీక్ష హాల్‌టికెట్ లేదా గుర్తింపు సంఖ్య, వివరాలతో కూడిన దరఖాస్తు పత్రాలు (డీఏఎఫ్--1, డీఏఎఫ్--2), డిజిటల్ సంతకం కోసం ఆధార్ కార్డు, ఇటీవల తీసిన ఒక పాస్‌పోర్టు సైజు ఫొటోను సమర్పించాల్సి ఉంటుంది. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అధికారిక వెబ్‌సైట్ స్ట్రజూం:7/స్త్రఎఅఅశీతీఱ్ఱఅవంర్బఎఎఎఅతీఎశ్రీవ్.వశ్రీఘఅ స్త్రుఱుఘ.స్త్రశీజ.ఱఅ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రం హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, ఎంఏఎం క్యాంపస్, ఇంటర్మీడియట్ విద్యామండలి వెనుక, శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్, మూసాపేట, నాంపల్లి, హైదరాబాద్--500001లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి కోసం కార్యాలయ పనివేళల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 040-23236112, 9059050062 నంబర్లను సంప్రదించవచ్చని, ఎఱతీవష్శీతీఎంఎఎష్వశ్రీఘఅ-స్త్రుఱుఘఏస్త్రఎఘఅశ్రీ.ఎశీఎ ఈ-మెయిల్ ద్వారా కూడా సమాచారం పొందవచ్చని అధికారులు తెలిపారు. సివిల్ సర్వీసెస్ ప్రధాన పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉచిత శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తుది ఇంటర్వ్యూలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత పదవులను సాధించాలని హనుమకొండ జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారులు కోరారు.

జాతీయ స్థాయిలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థినికి అరుదైన గౌరవం

రాష్ట్రపతి నిలయంలో యంగ్ అచీవర్‌గా సంధ్యారెడ్డి.. జాతీయ యువ పార్లమెంట్‌లో తెలంగాణకు ప్రాతినిధ్యం



హైద్రాబాద్, 16 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

యువతలో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) బయోటెక్నాలజీ యూనిట్ చేస్తున్న కృషి సత్ఫలితాలను ఇస్తోంది. ఈ క్రమంలో విశ్వవిద్యాలయానికి చెందిన ఇంటిగ్రేటెడ్ ఎం.ఎస్సీ. బయోటెక్నాలజీ 9వ సెమిస్టర్ విద్యార్థిని బర్రెడ్డి సంధ్యారెడ్డి జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఎన్ఎస్ఎస్ బయోటెక్నాలజీ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రాధిక తిప్పని ప్రోత్సాహం, మార్గదర్శకత్వంలో ముందుకు సాగిన సంధ్యారెడ్డి జాతీయ యువ పార్లమెంట్‌కు ఎంపికై తెలంగాణ రాష్ట్రం తరపున జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించారు. ఆమె ప్రతిభ, నాయకత్వ సామర్థ్యం, సాధించిన విజయాలను గుర్తించిన అధికారులు నవంబర్ 26న సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహించిన జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ వేడుకల్లో సంధ్యారెడ్డిని యంగ్ అచీవర్‌గా, గెస్ట్ స్పీకర్‌గా గౌరవించారు. ఈ సందర్భంగా ఆమె తన జీవిత ప్రయాణం, విద్యార్థి దశలో ఎదుర్కొన్న సవాళ్లు, సాధించిన విజయాలు, లక్ష్య సాధనకు చేసిన కృషి గురించి విద్యార్థులతో పంచుకున్నారు. యువత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా. రియాజ్, మాజీ రాష్ట్ర పన్నుల శాఖ కమిషనర్ డా. కె. రవిశంకర్, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం (మానూ) రాజకీయ శాస్త్ర విభాగాధిపతి నాగేశ్వరరావు, రాష్ట్రపతి నిలయం మేనేజర్ డా. కె. రజినీ ప్రియ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంధ్యారెడ్డిని ప్రముఖులు ఘనంగా సన్మానించారు. అలాగే వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆమె చేతుల మీదుగా క్విజ్, వక్తృత్వ పోటీల పతకాలను అందజేశారు. విద్యార్థి దశ నుంచే సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, సేవాభావం పెంపొందించేందుకు ఎన్ఎస్ఎస్ యూనిట్ చేస్తున్న కృషికి సంధ్యారెడ్డి విజయం నిదర్శనంగా నిలిచింది. జాతీయ యువ పార్లమెంట్‌లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహించడంతో పాటు రాష్ట్రపతి నిలయంలో యంగ్ అచీవర్‌గా గుర్తింపు పొందడం కాకతీయ విశ్వవిద్యాలయానికి, ఎన్ఎస్ఎస్ బయోటెక్నాలజీ యూనిట్‌కు గర్వకారణంగా నిలిచింది. ఆమె విజయంపై పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

సైబరాబాద్ సీపీ రమేశ్ రెడ్డి, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డికి జైలు శిక్ష విధించిన హైకోర్టు

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

కోర్టు ధిక్కరణ కేసులో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేశ్ రెడ్డి, మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డిలకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. న్యాయస్థానం ఆదేశాలను బేఖాతరు చేసినందుకు గాను ఇద్దరు సీనియర్ పోలీస్ అధికారులకు రెండు వారాల సాధారణ జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 2,000 చొప్పున జరిమానా విధించింది. ఒకవేళ జరిమానా చెల్లించకపోతే అదనంగా మరో వారం రోజుల పాటు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళ్తే.. గతంలో ఒక భూ వివాదానికి సంబంధించిన కేసులో పిటిషనర్‌కు పోలీస్ రక్షణ కల్పించాలంటూ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆ ఉత్తర్వులను ఉన్నతాధికారులు అమలు చేయకపోవడంతో బాధితుడు హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం, కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగానే ఉల్లంఘించారని నిర్ధారిస్తూ రమేశ్ రెడ్డి, కోటిరెడ్డిలను దోషులుగా తేల్చి ఈ శిక్షను ఖరారు చేసింది. అయితే, ఈ తీర్పుపై ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేసుకునేందుకు వీలుగా జైలు శిక్ష అమలును హైకోర్టు వారం రోజుల పాటు నిలిపివేసింది.

ధాన్యం కొనుగోలును సజావుగా నిర్వహించాలి

కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ ఎన్. రవి





పరకాల, 26 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అధికారులను ఆదేశించారు. ధాన్యం విక్రయించేందుకు కేంద్రాలకు వచ్చే రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గురువారం పరకాల, శాయంపేట మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పరకాల మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, రైతుల నుంచి ధాన్యం సేకరణ, సంబంధిత రికార్డుల నిర్వహణ, కొనుగోళ్ల పురోగతి తదితర అంశాలపై అధికారులను, కేంద్రాల నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ ఎన్. రవి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీసర్వే పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూముల కొలతల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని, నిర్దేశిత సమయంలో రీసర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సర్వేయర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్త్యాలపల్లి గ్రామ సర్పంచ్ మేకమల్ల వెంకటేష్, భూముల కొలతల శాఖ ఏడీ నూర్ సింగ్, పరకాల ఆర్డీవో డీఎస్. వెంకన్న, పరకాల, నడికూడ, శాయంపేట తహసీల్దార్లు విజయలక్ష్మి, రాణి, ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులకు ఆదేశాలు

హన్మకొండ, నవంబర్ 26 (జై భీమ్ న్యూస్):

వరంగల్‌లోని మహాత్మా గాంధీ మెమోరియల్ (ఎంజీఎం) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో చేపట్టిన అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి, నిర్ణీత సమయంలో నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం వరంగల్‌లోని ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న కాంపౌండ్ వాల్స్, ప్రధాన ద్వారం (మెయిన్ ఆర్చ్), పార్కింగ్ ప్రాంతాలు, గార్డెనింగ్ పనులతో పాటు ఫైబర్ రీన్‌ఫోర్స్డ్ ప్లాస్టిక్ (ఎఫ్ఆర్‌పీ) ప్యానెళ్ల ఏర్పాటు పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులు, సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ఆసుపత్రి పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యంగా గార్డెనింగ్ పనులను ప్రణాళికాబద్ధంగా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా పార్కింగ్ ప్రాంతాలను సక్రమంగా అభివృద్ధి చేసి, ఆసుపత్రి ప్రాంగణంలో రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిర్దేశిత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ సురేష్‌బాబు, ఈఈ దేవిక చౌహన్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్‌కుమార్, నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు శరవణకుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



కమలాపూర్ ఇటుక బట్టీల్లో ఎనిమిది కుటుంబాల కార్మికుల కష్టాలు!

అప్పుల పేరుతో కార్మికులను గుప్పిట్లో పెట్టుకున్నారంటూ ఆరోపణలు!
వారానికి కేవలం రూ.600 మాత్రమే ఇస్తున్నారని బాధితుల ఆవేదన..
స్వగ్రామాలకు వెళ్లనివ్వకుండా వేధిస్తున్నారని వెల్లడి!

కమలాపూర్, 26 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)





హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సిమెంట్ ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న ఎనిమిది కుటుంబాల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారంటూ ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు ప్రాంతం నుంచి ఉపాధి కోసం వలస వచ్చిన ఎనిమిది కుటుంబాలు ఇటుక బట్టీల్లో పనిచేస్తుండగా, కాంట్రాక్టర్ అప్పుల పేరుతో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధిత కార్మికులు ఆరోపిస్తున్నారు. కొంత మొత్తాన్ని ముందస్తుగా అప్పుగా ఇచ్చి, ఆ అప్పును సాకుగా చూపుతూ కొన్నేళ్లుగా తమతో పనులు చేయించుకుంటున్నారని వాపోతున్నారు. రోజంతా కష్టపడి పనిచేసినా తగిన కూలి డబ్బులు చెల్లించడం లేదని, వారానికి కేవలం రూ.600 మాత్రమే ఇస్తున్నారని, తమ స్వగ్రామమైన నెల్లూరుకు వెళ్లేందుకు కూడా అనుమతించకుండా అడ్డుకుంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలతో సహా ఇటుక బట్టీల వద్దే ఉంటూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితులపై వచ్చిన ఫిర్యాదుల మేరకు రెవెన్యూ, ఐసీడీఎస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారు. జీపీఓ శిరీష రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక కమలాపూర్ మండల కేంద్రంలోని సిమెంట్ ఇటుక బట్టీలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. బట్టీల్లో పనిచేస్తున్న కార్మికుల వివరాలు, వారి పని పరిస్థితులు, వేతనాల చెల్లింపు, ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కార్మికులు తమకు ఎదురవుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు సమాచారం. ముందస్తుగా ఇచ్చిన అప్పుల పేరుతో తమను పనుల్లోనే కొనసాగిస్తున్నారని, కష్టానికి తగిన వేతనం అందడం లేదని, స్వగ్రామాలకు వెళ్లే స్వేచ్ఛ కూడా లేకుండా పోయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. కార్మికుల ఆరోపణలు నిజమైతే ఇది సాధారణ వేతన వివాదం మాత్రమే కాకుండా బంధిత కార్మిక వ్యవస్థకు సంబంధించిన తీవ్రమైన అంశంగా పరిగణించాల్సి ఉంటుంది. నెల్లూరు నుంచి వచ్చిన ఎనిమిది కుటుంబాలకు ఎంత మొత్తంలో అప్పులు ఇచ్చారు? ఆ అప్పులకు సంబంధించి లెక్కలు నిర్వహిస్తున్నారా? కార్మికులు చేసిన పనికి ఎంత వేతనం చెల్లించాల్సి ఉంది? వారానికి రూ.600 మాత్రమే ఇస్తున్నారన్న ఆరోపణల్లో వాస్తవమెంత? కార్మికులను స్వగ్రామాలకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారా? అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. కార్మిక శాఖ, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో విచారణ చేపట్టి బాధితుల వాంగ్మూలాలను నమోదు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు కార్మికులకు రావాల్సిన బకాయి వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబాలకు స్వేచ్ఛగా స్వగ్రామాలకు వెళ్లే అవకాశం కల్పించి, అవసరమైన రక్షణ, పునరావాస సదుపాయాలు అందించాలని కోరుతున్నారు.

అప్పుల పేరుతో ఎనిమిది కుటుంబాల జీవితాలు బంధీనా?

ఉపాధి కోసం ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన కార్మికులకు పని కల్పించడం ఎంత ముఖ్యమో, వారి శ్రమకు తగిన వేతనం చెల్లించడం, స్వేచ్ఛగా జీవించే హక్కును కాపాడడం కూడా అంతే ముఖ్యమని పలువురు అభిప్రాయపడుతున్నారు. అప్పుల పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. కమలాపూర్ ఇటుక బట్టీల్లో ఎనిమిది కుటుంబాలు ఎదుర్కొంటున్నాయని చెబుతున్న సమస్యలపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి బాధితులకు న్యాయం చేస్తారా? అన్నది వేచి చూడాల్సి ఉంది.



నెలకు రూ.5 వేల నిరుద్యోగ భృతి.. రూ.5కే భోజనం.. 10 లక్షల కొలువులు: సమాజ్‌వాదీ పార్టీ మేనిఫెస్టో

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సమరానికి సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్ భారీ వరాల జల్లు కురిపించారు. 'జన్-మన్ ఘోషణ్ పత్ర', 'సత్తాయిస్ కా సంకల్ప్: పీడీఏ కా ప్రాణ్‌పత్ర' పేరిట గురువారం లక్నోలో ఆకర్షణీయమైన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. నిరుద్యోగ గ్రాడ్యుయేట్లకు నెలకు రూ.5,000 భృతి, రూ. 5కే కడుపునిండా భోజనం అందించే 'సమాజ్‌వాదీ క్యాంటీన్లు', తొలి క్యాబినెట్ భేటీలోనే 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) పునరుద్ధరణ వంటి బంపర్ హామీలతో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఉద్యోగం దక్కేంతవరకు నిరుద్యోగ యువతకు నెలకు రూ.5,000 చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని, పేపర్ లీకేజీలపై ఉక్కుపాదం మోపుతూ 3 నుంచి 6 నెలల్లోనే పారదర్శకంగా రిక్రూట్‌మెంట్లు పూర్తి చేస్తామని అఖిలేష్ హామీ ఇచ్చారు. విద్యారంగానికి పెద్దపీట వేస్తూ గతంలో మూతపడిన 26 వేల ప్రైమరీ పాఠశాలలను పునఃప్రారంభిస్తామన్నారు. 12వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు అందజేస్తామని స్పష్టం చేశారు. పేద, పీడీఏ (వెనుకబడిన, దళిత, మైనార్టీ) వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యలో సమాన అవకాశాలు కల్పించడంతో పాటు పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొస్తామన్నారు. రైతుల సంక్షేమానికి సంబంధించి వ్యవసాయ రుణాల మాఫీ, 23 రకాల పంటలతో పాటు పాలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రకటించారు. చెరకు బకాయిల చెల్లింపు కోసం రూ.15,000 కోట్ల ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసి 24 గంటల్లోనే రైతులకు నగదు జమ చేస్తామన్నారు. పీడీఏ వర్గాల సాధికారత కోసం రూ.50 కోట్ల వరకు విలువైన ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఏకంగా 50 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామని వెల్లడించారు. కులగణన నిర్వహణ, వృద్ధ మహిళలకు, చేతివృత్తుల కళాకారులకు ఏటా రూ.40,000 పింఛను, పేదలకు ఉచిత వైద్యం, క్యాన్సర్ రోగులకు ఉచిత చికిత్స అందిస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారు. భూకబ్జాలపై కఠిన చర్యల కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని పేర్కొంటూ.. ఇది రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి రోడ్‌మ్యాప్ అని అఖిలేష్ పేర్కొన్నారు.

ఎన్నికల పర్యవేక్షణకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు

వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల పరిస్థితిని నిరంతరం పరిశీలించిన జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్





రాజమహేంద్రవరం, 26 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ (ఆర్ఎంసీ) ఎన్నికలతో పాటు జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక కేంద్రీకృత ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా ఈ కంట్రోల్ రూమ్ ద్వారా పోలింగ్ సరళిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించి ఎన్నికల పర్యవేక్షణకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ వ్యవస్థ పనితీరును తనిఖీ చేశారు. ప్రత్యక్ష ప్రసారాల ద్వారా పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను పరిశీలించి, అక్కడి పరిస్థితులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆర్ఎంసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల వారీగా ఓటింగ్ సరళి, ఎన్నికల సిబ్బంది విధుల నిర్వహణ, పోలింగ్ సమయంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేలా కంట్రోల్ రూమ్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాల పరిస్థితిని నిరంతరం గమనిస్తూ, అవసరమైన సందర్భాల్లో సంబంధిత ఎన్నికల అధికారులకు తక్షణ సమాచారం అందించేలా సమన్వయ వ్యవస్థను అందుబాటులో ఉంచారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ సూచించారు. పోలింగ్ కేంద్రాల నుంచి అందే సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, ఎలాంటి సమస్యలు తలెత్తినా ఆలస్యం చేయకుండా స్పందించాలని కంట్రోల్ రూమ్ సిబ్బందికి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చూడటమే కేంద్రీకృత కంట్రోల్ రూమ్ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించారు.

పరిగిలో అరుదైన వైద్య ఘటన..

17 ఏళ్ల బాలుడి శరీరంలో గర్భాశయం గుర్తింపు!

అరుదైన జన్యుపరమైన సమస్యగా గుర్తించిన వైద్యులు.. శస్త్రచికిత్స విజయవంతం



వికారాబాద్, నవంబర్ 26(జై భీమ్ న్యూస్)

వికారాబాద్ జిల్లా పరిగిలో ఓ అరుదైన వైద్య కేసు వెలుగులోకి వచ్చింది. 17 ఏళ్ల బాలుడి శరీరంలో గర్భాశయం ఉన్నట్లు వైద్యులు గుర్తించడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఓ గ్రామానికి చెందిన బాలుడు కొంతకాలంగా కడుపునొప్పి, గజ్జల ప్రాంతంలో వాపుతో బాధపడుతూ చికిత్స నిమిత్తం పరిగిలోని ఛత్రాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆశ్రయించాడు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన ఆసుపత్రి వైద్యులు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో బాలుడి శరీరంలో గర్భాశయం ఉన్నట్లు గుర్తించారు. అరుదైన జన్యుపరమైన సమస్య అయిన ఎంపీడీఎస్ ఉండవచ్చని వైద్యులు అనుమానించారు. సాధారణంగా పురుషుల శరీర నిర్మాణంలో కనిపించని గర్భాశయం బాలుడి శరీరంలో ఉండటంతో ఈ కేసు వైద్యపరంగా ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకుంది. అనంతరం వైద్యులు బాలుడి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి అవసరమైన శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ శస్త్రచికిత్స విజయవంతమైనట్లు సమాచారం. ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. అరుదైన జన్యుపరమైన సమస్యలు కొన్నిసార్లు చిన్న వయస్సులో గుర్తించబడకపోవచ్చని, ఇలాంటి సందర్భాల్లో సరైన వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలు ఎంతో కీలకమని ఈ ఘటన తెలియజేస్తోంది. బాలుడికి వైద్య పరీక్షలు నిర్వహించి అరుదైన సమస్యను గుర్తించి విజయవంతంగా శస్త్రచికిత్స చేసిన ఛత్రాజీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యుల కృషిపై స్థానికంగా చర్చ జరుగుతోంది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

భారతదేశ వైవిధ్యంలో ఐక్యతను చాటుతున్న గొప్ప గ్రంథం మన రాజ్యాంగం





రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ కాపాడాలి - జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్

రాజమహేంద్రవరం, 26 నవంబర్ 2026 (జై భీమ్ న్యూస్)

భారతదేశంలోని విభిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలు, మతాలు, ప్రాంతాలకు చెందిన ప్రజలను ఐక్యంగా ఉంచుతున్న గొప్ప గ్రంథం భారత రాజ్యాంగమని రాజమహేంద్రవరం జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవడంతో పాటు, దేశం పట్ల తమ బాధ్యతలను కూడా నిబద్ధతతో నిర్వర్తించాలని ఆమె పిలుపునిచ్చారు. గురువారం భారత రాజ్యాంగ దినోత్సవం (సంవిధాన్ దివస్) సందర్భంగా జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. భాస్కర్ రెడ్డి, సీపీఓ అప్పలకొండ, కలెక్టరేట్ ఏఓ ఆలీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ ముసాయిదా కమిటీ సుమారు రెండున్నరేళ్ల పాటు విస్తృతంగా చర్చలు జరిపి, ప్రపంచంలోని వివిధ దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించిందని వివరించారు. మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగ సవరణలకు అవకాశం కల్పిస్తూనే, దాని మౌలిక సూత్రాలకు ఎలాంటి భంగం కలగకుండా రూపొందించడం భారత రాజ్యాంగం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, అదే సమయంలో రాజ్యాంగం నిర్దేశించిన ప్రాథమిక విధులను కూడా బాధ్యతగా పాటించాలని సూచించారు. రాజ్యాంగంలోని సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, న్యాయం వంటి ఉన్నతమైన విలువలకు ప్రతిబింబమైన రాజ్యాంగ ప్రవేశిక స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కోరారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిందని, ఆ చారిత్రాత్మక దినోత్సవాన్ని గుర్తుచేసుకుంటూ 2015 నుంచి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగంగా భారత రాజ్యాంగం గుర్తింపు పొందిందని, దేశ సమగ్రతను కాపాడటంలో, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో, పౌరుల హక్కులకు రక్షణ కల్పించడంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. కార్యక్రమం ముగింపులో జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది అందరూ నిలబడి భారత రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, వాటికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఓ అప్పలకొండ, కలెక్టరేట్ ఏఓ ఆలీ, వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను ప్రోత్సహించడమే లక్ష్యం: డీఈఓ ఎల్.వి. గిరిరాజ్ గౌడ్

హన్మకొండ, 26 నవంబర్ 2026(జై భీమ్ న్యూస్)



విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మక ఆలోచనా విధానం, పరిశోధనా ఆసక్తిని పెంపొందించడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడమే లక్ష్యంగా జిల్లా స్థాయి సైన్స్, గణిత, సాంఘిక శాస్త్ర ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి డిసెంబర్ 2 నుంచి 4వ తేదీ వరకు కాజీపేటలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు ఈ ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడానికి, వారిలో శాస్త్రీయ పరిజ్ఞానం, పరిశోధనా దృక్పథం, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు పుస్తకాల్లో నేర్చుకున్న విజ్ఞానాన్ని ఆచరణలో పెట్టి వినూత్న నమూనాలు, ప్రయోగాత్మక ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించేందుకు ఈ కార్యక్రమం చక్కటి వేదికగా నిలుస్తుందని తెలిపారు. ఈ జిల్లా స్థాయి ప్రదర్శనల్లో ఐదు విభాగాలకు సంబంధించి 500కు పైగా నమూనాలు, ప్రాజెక్టులు, వినూత్న ఆలోచనలు ప్రదర్శనకు రానున్నాయి. రాజ్య స్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2026-27లో భాగంగా జిల్లా స్థాయి సైన్స్ ప్రదర్శనలో సుమారు 300 నమూనాలను ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2025-26 జిల్లా స్థాయి ప్రదర్శన, ప్రాజెక్టుల పోటీలో 82 ప్రదర్శనలు, పీఎం శ్రీ పాఠశాలల నుంచి సుమారు 30 సైన్స్ నమూనాలు ప్రదర్శించనున్నారు. సాంఘిక శాస్త్ర విభాగంలో మొత్తం 49 ప్రదర్శనలు ఏర్పాటు చేయనుండగా, తెలంగాణ ఫ్యూచర్ ఇన్నోవేటర్స్ ఛాలెంజ్ 1.0లో భాగంగా విద్యార్థులు రూపొందించిన 30 వినూత్న ఆలోచనలను ప్రదర్శించనున్నారు. ఈ ప్రదర్శనలు విద్యార్థుల ఆలోచనా శక్తి, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మకతకు అద్దం పట్టనున్నాయి. కార్యక్రమ షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 2వ తేదీన విద్యార్థులు, ప్రదర్శన నమూనాల నమోదు ప్రక్రియ నిర్వహించనున్నారు. డిసెంబర్ 3వ తేదీన ప్రదర్శనలను ప్రారంభించనుండగా, డిసెంబర్ 4వ తేదీన ప్రదర్శనలు కొనసాగించి ముగింపు కార్యక్రమం నిర్వహించనున్నారు. విద్యార్థులు రూపొందించిన వినూత్న శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాత్మక ప్రాజెక్టులు, గణిత అంశాలపై రూపొందించిన నమూనాలు, సామాజిక సమస్యలు, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన సాంఘిక శాస్త్ర ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, పరిశీలనా నైపుణ్యం, కొత్త విషయాలను అన్వేషించే ఆసక్తి పెరుగుతుందని విద్యాశాఖ భావిస్తోంది. కావున విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ జిల్లా స్థాయి ప్రదర్శనలను సందర్శించి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ కోరారు.

భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న ఆదాయపు పన్ను శాఖ డైరెక్టర్ జనరల్ రాజర్షి ద్వివేది



వరంగల్, 26 నవంబర్ 2106 (జై భీమ్ న్యూస్)

వరంగల్ మహానగరంలోని చారిత్రక ప్రసిద్ధి చెందిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల ఆదాయపు పన్ను శాఖ డైరెక్టర్ జనరల్ రాజర్షి ద్వివేది, ఐఆర్ఎస్ దంపతులు గురువారం ఉదయం సందర్శించారు. ఆయన వెంట శ్రీకాంత్ రెడ్డి, ఐఆర్ఎస్ కూడా ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ప్రముఖులకు దేవస్థాన ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి రామేశ్వరరావు, కమటం వేణుగోపాల్, కారెంగు సురేష్ బాబు, వల్లూరి పవన్ కుమార్, చిదురాల అంజనీదేవి, మాడిశెట్టి నతీష్, రమేష్ చంద్ భంగ్, పేరాల శ్రీనివాసరావుతో పాటు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజర్షి ద్వివేది దంపతులు శ్రీ భద్రకాళీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ మహామండపంలో అర్చకులు, వేదపండితులు వేదమంత్రోచ్ఛారణల మధ్య మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేసి అమ్మవారి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు ఆరోగ్య సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి





ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలి.. లక్ష్యాలు సాధించని వైద్యాధికారులపై చర్యలు తప్పవు
హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్

హన్మకొండ, నవంబర్ 26 (జై భీమ్ న్యూస్)

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాతా శిశు ఆరోగ్య సేవలకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని, సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచేందుకు వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు. ప్రభుత్వ వైద్య సేవల్లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించని వైద్యాధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య, వివిధ ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు, మాతా శిశు ఆరోగ్య సేవలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల భవన నిర్మాణాలు, వ్యాధి నిరోధక టీకాలు, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, టీబీ నిర్మూలన, దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గర్భిణిని మొదటి మూడు నెలల్లోనే ఆరోగ్య కేంద్రాల్లో నమోదు చేయాలని, ప్రతి గర్భిణికి నాలుగు ప్రసవపూర్వ వైద్య పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీతోపాటు వాటి వినియోగంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, పరీక్షలకు సంబంధించిన వివరాలను సంబంధిత పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలో సిజేరియన్ ప్రసవాలు అధికంగా జరుగుతుండటంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, గర్భిణులతో పాటు వారి కుటుంబ సభ్యులకు సాధారణ ప్రసవాల ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని సూచించారు. 24 గంటల ప్రసూతి సేవలు అందించే ఆసుపత్రుల్లో అవసరమైన వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మాతా శిశు ఆరోగ్య సేవల పనితీరులో హనుమకొండ జిల్లా రాష్ట్రస్థాయిలో 32వ స్థానంలో ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో జిల్లా ముందంజలో ఉన్నప్పటికీ, అత్యంత కీలకమైన మాతా శిశు ఆరోగ్య సేవల్లో వెనుకబడటం సరికాదని పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాతా శిశు ఆరోగ్య సంరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల భవన నిర్మాణాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న స్థలాల కేటాయింపును వెంటనే పూర్తి చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో అన్ని లక్ష్యాలను సాధించాలని, ముఖ్యంగా హెచ్‌పీవీ టీకాల పంపిణీని మరింత మెరుగుపరచాలని సూచించారు. అసంక్రమిత వ్యాధుల నియంత్రణలో భాగంగా స్క్రీనింగ్ పరీక్షలను విస్తృతం చేయడంతోపాటు వ్యాధులు గుర్తించిన ప్రతి ఒక్కరికీ నిరంతర వైద్య సేవలు, అవసరమైన మందులు అందించాలని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా టీబీ అనుమానితులను గుర్తించి తెమడ నమూనాలు సేకరించాలని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి సకాలంలో చికిత్స అందిస్తూ, చికిత్స మధ్యలో నిలిపివేయకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నియంత్రణకు రక్తపు నమూనాల సేకరణను పెంచాలని, ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతాల్లో తక్షణమే పారిశుద్ధ్య, దోమల నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రతి వైద్యాధికారి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, హనుమకొండ జిల్లాను రాష్ట్రస్థాయిలో మెరుగైన స్థానంలో నిలిపేందుకు వైద్యాధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అప్పయ్య, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, పరకాల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరహరి, కమలాపూర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మదన్ మోహన్, ఎస్ఎన్‌సీయూ ఇన్‌చార్జి డాక్టర్ మానస, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ రజిత, డాక్టర్ మురళి, డాక్టర్ ప్రదీప్ రెడ్డి, వైద్యాధికారులు, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

317 కొట్టినా దక్కని విజయం: రైజింగ్ స్టార్స్ సెమీస్‌లో భారత్‌కు షాక్.. ఫైనల్లోకి శ్రీలంక!

పురుషుల రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ తొలి సెమీఫైనల్‌లో భారత్-ఎ జట్టుకు తీవ్ర నిరాశ ఎదురైంది. దోహా వేదికగా శ్రీలంక-ఎ జట్టుతో జరిగిన కీలక పోరులో బ్యాటర్లు రాణించి 317 పరుగుల భారీ స్కోరు సాధించినప్పటికీ, భారత బౌలర్ల వైఫల్యంతో పరాజయం తప్పలేదు. లంక ఓపెనర్లు లసిత్ క్రూస్‌పుల్లె (116), సినీత్ జయవర్ధనే (105) వీరోచిత శతకాలతో చెలరేగడంతో భారత్ నిర్దేశించిన 318 పరుగుల లక్ష్యాన్ని శ్రీలంక-ఎ జట్టు 41.3 ఓవర్లలో కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. దీంతో టోర్నీ నుంచి భారత్ నిష్క్రమించగా, శ్రీలంక ఫైనల్లోకి అడుగుపెట్టింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 317 పరుగులు చేసింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (40) మెరుపు ఆరంభం ఇవ్వగా, అభిషేక్ శర్మ (78), కెప్టెన్ తిలక్ వర్మ (53), చివర్లో షాబాజ్ అహ్మద్ (54 నాటౌట్) అర్ధశతకాలతో అలరించారు. అయితే 318 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక బ్యాటర్లు మొదటి ఓవర్ నుంచే భారత బౌలర్లపై విరుచుకుపడ్డారు. తొలి వికెట్‌కు ఓపెనర్లు ఇద్దరూ ఏకంగా 174 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని జోడించి మ్యాచ్‌ను భారత్ చేతుల్లో నుంచి లాగేసుకున్నారు. సినీత్ జయవర్ధనే కేవలం 70 బంతుల్లోనే 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 105 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. మరో ఓపెనర్ క్రూస్‌పుల్లె 107 బంతుల్లో 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 116 పరుగులు బాది జట్టు విజయాన్ని ఖాయం చేశాడు. ఆ తర్వాత వచ్చిన నిషాన్ మధుష్క (58 నాటౌట్), కెప్టెన్ పవన్ రత్నాయకే (31 నాటౌట్) కూడా దూకుడుగా ఆడి లాంఛనాన్ని పూర్తి చేశారు. లంక బ్యాటర్ల ధాటికి భారత బౌలర్లు ఏ దశలోనూ ప్రభావం చూపలేకపోయారు. హర్షిత్ రాణా 7 ఓవర్లలో 61 పరుగులిచ్చి ఒక వికెట్ తీయగా, షాబాజ్ అహ్మద్ 10 ఓవర్లలో 60 పరుగులిచ్చి మరో వికెట్ పడగొట్టాడు. అర్షద్ ఖాన్, సూర్యాంశ్ షెడ్గేలు ఓవర్‌కు 11.50కి పైగా ఎకానమీతో పరుగులు సమర్పించుకున్నారు. బ్యాటింగ్‌లో 317 పరుగులు చేసినా.. బౌలింగ్ విభాగం ఘోరంగా విఫలం కావడంతో భారత్ సెమీస్‌లోనే ఇంటిబాట పట్టాల్సి వచ్చింది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM